తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :251 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 24 మంగళవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



## 47 డ్రోన్లను కూల్చివేశాం:
### ఉక్రెయిన్ వైమానిక దళం కీలక ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్ 23 తెలుగు వెలుగు:**

దేశవ్యాప్తంగా రష్యా ప్రయోగించిన 72 డ్రోన్లలో.. 47 డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. టెలిగ్రామ్‌లో దీనిపై ఆ దేశ సైన్యం ప్రకటన చేసింది. తమ మిలిటరీ తొమ్మిది ప్రదేశాల్లో దాడుల్ని తిప్పికొట్టిందన్నారు. కీవ్ ప్రాంతంలో అనేక ప్రైవేటు ప్రదేశాలు, ఇండ్లు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. కెమిలిన్స్టికి ప్రాంతంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. విద్యుత్తు లైన్ దెబ్బతిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. 25 డ్రోన్లు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయని ఉక్రెయిన్ తెలిపింది.

## ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వ్యాఖ్యలు
### 70 గంటల పనిదినాలపై కొనసాగుతున్న చర్చ
### విభేదించిన ఎంపి కార్తీ చిదంబరం

**న్యూఢిల్లీ,డిసెంబర్23తెలుగు వెలుగు:**



అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటలు చొప్పున పని చేయాలంటూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలపై చర్చ కొనసాగుతూనే ఉంది. తాజాగా ఆయన అభిప్రాయాన్ని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం విభేదించారు. సుదీర్ఘంగా పని చేయాలని చెప్పడం అర్థరహితం అని,

వివరాలు 12లో

# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు



- దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
- దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు
- యువతను అభినందించిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ,డిసెంబర్23తెలుగు వెలుగు:**

తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు.

వివరాలు 12లో

## సందేశాత్మక చిత్రాలకు చోటేది
### జైభీమ్ లాంటి సినిమాలకు అవార్డులేవీ
### స్మగ్లర్ లాంటి పుష్ప సినిమాలకు అవార్డులా
### మంత్రి సీతక్క ఆవేదన

**ములుగు,డిసెంబర్23తెలుగు వెలుగు:**



అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు.

వివరాలు 12లో

## సంధ్యా థియేటర్ ఘటన
# పోలీసుల వైఫల్యం
### అల్లు అర్జున్‌పై ప్రభుత్వం కక్షసాధింపు
### మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్23తెలుగు వెలుగు:**

అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు.

వివరాలు 12లో

## నమ్మక ద్రోహానికి పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం
### నమ్మించి నట్టేట ముంచుతుంది : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,డిసెంబర్ 22 తెలుగు వెలుగు:**



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం, రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు ఓ మాట, ఎన్నికలలో గెలిచాక మరో మాట..

వివరాలు 12లో

## సహనాన్ని కోల్పోయా.. క్షమించండి
### జాతీయ మీడియాకు సిపి సివి ఆనంద్ క్షమాపణలు
### ఎక్స్ వేదికగా వెల్లడించిన కమిషనర్

**హైదరాబాద్,డిసెంబర్23తెలుగు వెలుగు**



:హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని

వివరాలు 12లో

## కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమ అభివృద్ధి
### అందరూ బాగుండాలన్నదే మా విధానం
- థియేటర్ ఘటనలో వివరాలు వెల్లడించిన సిఎం
- ఎవరో రాసిన స్క్రిప్టు చదివిన అల్లు అర్జున్
- సినీ పరిశ్రమపై కాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉండదు
- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్23తెలుగు వెలుగు:**

వివరాలు 12లో

తెలుగు-వెలుగు

## సంపాదకీయం

### ప్రమాదంలో

# వివాహ వ్యవస్థ !

మాతృదేశ సర్వోన్నత న్యాయస్థానం తరచూ తమ నవ సంబంధాలు, కటుంబ, వివాహ వ్యవస్థలపై తీర్పులలో కీలక వ్యాఖ్యలు చేస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ జంటకు విడాకులు ఇచ్చే సమయంలో పెళ్లి బంధం గురించి సుప్రీంకోర్టు చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య వివాహ బంధం అనేది ఒకరిపై ఒకరికి పరస్పరం ఉండే విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ జంట మధ్య నమ్మకం, సహచర్యం, వారిద్దరి మధ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుందని తెలిపింది. తన భర్త నుంచి తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ ఇచ్చిన విడాకుల తీర్పును ఆ భార్య సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. ఆ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అంటే కలిసి ఉండాలని ఇద్దరిలో ఏ ఒక్కరికీ లేకపోయినా ఆ బంధం నిలబడదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక, విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు మరొక కేసులో చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగం అవుతు న్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటు న్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు.

పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమనిస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగం అవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం

జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటిష్టంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం ఉంది.

# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి

భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

# సందేశాత్మక చిత్రాలకు చోటేది

మొదటిపేజీ తరువాయి

అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.

# ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ముందు సమర్థతపై దృష్టిపెట్టాలని కౌంటర్ ఇచ్చారు. ’70 పని గంటల విధానాన్ని సమర్థిస్తూ నారాయణమూర్తి గత కొంతకాలంగా వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ కార్యక్రమంలో ఆయన మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించారు. ‘భారత్ వారానికి ఆరు పనిదినాల నుంచి ఐదు రోజుల పనికి మారడంపై నేను తీవ్ర అసంతృప్తిగా ఉన్నా. వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై నాకు నమ్మకం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయులు విశ్రాంతి తీసుకోవడం కాదు త్యాగాలు చేయాలి. నేను ప్రతిరోజూ ఉదయం 6.30 గంటలకే ఆఫీసుకు వెళ్లి.. రాత్రి 8.40 గంటలకు బయటికొస్తా. వారానికి ఆరున్నర రోజులు పనిచేస్తా‘ అని వ్యాఖ్యానించారు. దీనిపై కార్తీ చిదంబరం స్పందిస్తూ.. నారాయణమూర్తి అభిప్రాయంపై విమర్శలు గుప్పించారు. ‘సుదీర్ఘంగా పనిచేయడం అనేది అర్థరహితం. దానికి బదులుగా సమర్థతపై దృష్టిపెట్టాలి. అసమర్థమైన, నాసిరకం మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను ఎదుర్కొంటూ మన రోజువారీ జీవితం ఒక పోరాటంలా సాగుతోంది. మంచి సామాజిక క్రమం, సామరస్య పరిస్థితుల కోసం వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ అనేది చాలా ముఖ్యం. వాస్తవానికి మనం వారానికి 4 రోజుల పని విధానానికి మారాలి. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల కల్లా పని ముగియాలి‘ అని కాంగ్రెస్ ఎంపీ వివరించారు.ఆ మధ్య ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ’ది రికార్డ్’ అనే పాడ్‌కాస్ట్ తొలి ఎపిసోడ్‌లో మాట్లాడిన నారాయణమూర్తి.. ప్రపంచదేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలాగైతే కష్టపడ్డాయో.. మనమూ అలాగే శ్రమించాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా.. మరికొందరు బాస్‌లు మాత్రం నారాయణమూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.

# పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్,డిసెంబర్23తెలుగు వెలుగు:



భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.

## సంధ్యా థియేటర్ ఘటన

# పోలీసుల వైఫల్యం

మొదటిపేజీ తరువాయి

ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభీష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## నమ్మక ద్రోహానికి పాల్పడుతున్న

# రేవంత్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. ‘ఎన్నికల ముందు ఓ మాట.. ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం, దుర్కి, నస్రుల్లాబాద్, మిర్జాపూర్, నాచుపల్లిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రుణాలు మాఫీ చేసి అన్నదాతకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, డబ్బులు కట్టాలంటూ అంకోల్ తండాలో రైతులపై ఒత్తిడి తీసుకురావడం, బలవంతంగా భూముల వేలానికి ప్రయత్నించడం నియంతృత్వ పాలనను తలపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం , రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనం.’ అంటూ ట్వీట్ చేశారు.

## సహనాన్ని కోల్పోయా..

# క్షమించండి

మొదటిపేజీ తరువాయి

కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ‘ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా‘ అని తెలిపారు. మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై తెలంగాణ సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రులు ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు. ఈ ఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భాజపా నేతలు యత్నిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని.. ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసిన

# సంగారెడ్డి జిల్లా పోలీసులు...

### సుమారు 18 లక్షల విలువ గల 24-తులాల బంగారం, టీవీ-స్వాధీనం, పోలీసుల







**వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగలు అరెస్ట్**

**బంగారు ఆభరణాలు వివిధ పరికరాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు**

**అదుపులో నిందితుడు.**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్,**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి**

ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు ఎస్పీ మాట్లాడుతూ.. నిందితుడు ముద్దంగి భీమేష్ తండ్రి తిరుపతి, వయసు: 25 సం,లు, కులం వడ్డెర, వృత్తి: కులీ పని, నివాసం జన్నారం గ్రామం, మరికల్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా. ప్రస్తుత నివాసం లేబర్ అడ్డ, నాంపల్లి, హైదరాబాద్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్, మహబూబ్ నగర్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిదిలో తాళం వేసిన ఇండ్లను టార్గెట్ గా చేసుకొని రాత్రి నేరాలకు పాల్పడుతూ.. తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదిస్తూ జెల్సాలు చేస్తున్నాడు. ఇదే క్రమంలో అతడు మార్చి నెలలో రామచంద్రపురం పోలీసు స్టేషన్ పరిదిలోని రెండు ఇళ్ళలో, అక్టోబర్ నెలలో హయత్ నగర్ పి.యస్ రాచకొండ కమిషనరేట్ పరిదిలోని రెండు ఇళ్ళలో, నవంబర్ నెలలో అమీన్ పూర్ పి.యస్ పరిదిలోని ఏడు ఇళ్ళలో తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతూ బంగారు, వెండి ఆభరణాలు, నగదు, చోరీ కి పాల్పడ్డాడుతేదీ 22.12.2024 సాయంత్రం సమయంలో అమీన్ పూర్, బిఎస్ ర్ కాలనీలో అనుమానాస్పదంగా తిరుగున్న నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు గత కొంత కాలంగా రాత్రి పుట ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేసినట్లుగా ఒప్పుకున్నాడు. నేరస్థుడి పై గతంలో జడ్చర్ల పోలీసు స్టేషన్ లో 5, షాద్ నగర్ పోలీసు స్టేషన్ లో 8, దుండిగల్ పోలీసు స్టేషన్ లో 4, అమీన్పూర్ పోలీసు స్టేషన్ లో 1, మహబూబ్ నగర్ రూరల్ పోలీసు స్టేషన్ లో 1, అఫ్జల్ గంజ్ పోలీసు స్టేషన్ లో 1, ఆదిబట్ల పోలీసు స్టేషన్ లో 4, ఇబ్రహీం పట్నం పోలీసు స్టేషన్ లో 3, హయాత్ నగర్ పోలీసు స్టేషన్ లో 1, నాంపల్లి పోలీసు స్టేషన్ లో 1, అబ్దుల్లా పూర్ మెట్ పోలీసు స్టేషన్ లో 1, మొత్తం 30 కేసులు కలవు.ఈ నేరాలకు సంభందించి జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, సిసియస్ ఇనిస్పెక్టర్ శివ కుమార్ పర్యవేక్షణలో సిసియస్ ఎస్.ఐ. శ్రీకాంత్, అమీన్ పూర్ ఎస్.ఐ. విజయ్ రావ్, హెడ్ కానిస్టేబుల్ రేక్యా, కానిస్టేబుళ్లు అన్వర్, శశి, సలీం, ప్రశాంత్, ప్రేం సింగ్ సిబ్బందితో టీం ను ఫామ్ చేసి అంతర్ జిల్లా నేరస్థుడిని పట్టుకోవడానికి గాను దొరికిన క్లూస్ తో గత కొన్ని రోజులుగా గాలిస్తూ నేరస్థుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు చేసిన నేరాలను ఒప్పుకోవడంతో అతడి వద్ద నుండి నేర సొత్తును రికవరీ చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, అమీన్ పూర్ ఇనిస్పెక్టర్ సదా నాగరాజు, సిసియస్ ఇనిస్పెక్టర్ శివ కుమార్, సిసియస్ ఎస్.ఐ. శ్రీకాంత్, అమీన్ పూర్ యస్. ఐ విజయ్ రావ్, సిసియస్ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ అంతర్ జిల్లా దొంగను పట్టుకొన్న మొత్తం టీంను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు అందించడం జరుగుతుందన్నారు.సంగారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రజలు అందరూ తమ తమ కాలనీ, నివాస సముదాయాలలో సిసి కామెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించడం జరుగుతుంది. అదే విధంగా విలువైన వస్తువులను లాకర్లలో భద్రపరుచుకోవాల్సిందిగా, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా సూచించారు.

## స్వంత ఖర్చులతో మరమ్మత్తులు ప్రారంభించిన

### జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 డిసెంబర్ 23**

సంగారెడ్డి హైవే 65 అనుకోని ఉన్న మైల్ స్టోన్ హెూటల్ ప్రక్కనుండి శ్రీ విజ్ఞాన్ కాలనీ వెళ్లే దారి మొత్తం గుంతల ఏర్పడడం వల్ల కాలనీవాసులకు రాక పోకలకు ఇబ్బంది కలుగుతుందని కాలనీ వాసులు అందరూ కలిసి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారిని కలిసి కాలనీ దారిని మరమ్మతులు చేయించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి కాలనీవాసులు ఇబ్బందిని గుర్తించి తక్షణమే స్పందించి తన సొంత ఖర్చులతో కాలనీ దారిని మొరం పోయించి దారిని చదును చేయించారు. విజ్ఞాన్ కాలనీ అసోసియేషన్ అందరు కలిసి గోదావరి అంజి రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది .జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మరమ్మత్తుల కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి గోదావరి అంజిరెడ్డి ప్రారంభించారు .జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి ,పోచారం రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజు కసినివాసు జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ శివంగుల నాగరాజు గిరిధర్ మరియు కాలనీవాసులు జయపాల్ రెడ్డి, దుర్గం శ్రీనివాస్ ,సంతోష్, తిరుమల్, రాములు ,అంజిరెడ్డి, ప్రభు చారి ,ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం .

**సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**

జిల్లా పరిషత్ హై స్కూల్ రామచంద్రపురం లో శ్రీరామనుజన్ గణిత శాస్త్రవేత్త పుట్టినరోజు పురస్కరించి జాతీయ గణిత దినోత్సవం ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా పి పి రాథోడ్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యతో పాటు నిత్యజీవియన్ అవసరంలో గణిత చాలా గొప్పది దీనిలో గుణాత్మక సామర్థ్యాలు పెంచడానికి కృషి చేయాలని కోరారు. తర్వాత ఉపాధ్యాయులు. ఎన్ సౌభాగ్య.వి మూర్తి. శ్యామల . సుధారాణి. కరుణ సిరి. మహమ్మద్ ఘాజీ అమీర్. ప్రసంగించారు. విద్యార్థులు ద్వారా రంగోలి మరియు మ్యాథ్స్ ఎగ్జిబిషన్. వ్యాసరచన మరియు వకృత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. గతంలో జిల్లా స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయి కి ఎంపికైన సయ్యదా హానియ కు అభినందించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి. షేక్ పసియోద్ద. మోహన్. బి కిషోర్. హసీబే ఉద్దీన్ వికర్. గాల్ రెడ్డి. మాధవి..నజమా మెహర్. సి నరేందర్. నాదిరా అంజుమ్. శశికళ. హాజరబిగం. ఎం వసంత్. శ్రీలత మరియు పి రజిత సమావేశ విధులు నిర్వహించారు



## విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేస్తాం...

**ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీసి..**

**ప్రజల తరుపున పోరాటానికి ఎక్కడ కూడా తగ్గేది లేదు**

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంగారెడ్డి నియోజకవర్గం...**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల జిల్లా భావాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం సందర్శించి, కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు... ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి విశ్రాంత ఉద్యోగులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు... భావన నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు...2018లో మాజీ మంత్రి హరీశ్‌రావు గారు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి ఆశీర్వాదంతో సంఘ భవనానికి స్థలం కేటాయించి నిధులు కేటాయించారని వారు గుర్తు చేశారు... ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... నా గెలుపుకు కృషి చేసిన మీ అందరికీ శిరస్సు వంచి పాదాభివందనం... సంఘ భావానికి పూర్తి సహకారం ఉంటుంది... భవనం పైన అంతస్తు వేసుకోవడానికి కూడా నా సహకారం ఉంటుంది...మీరు పోగు చేసి ఖర్చు చేసిన డబ్బులు కూడా ఇప్పించడానికి కృషి చేస్తా... మీ అవసరాలకు కొంత డబ్బును కూడా ఇవండానికి నా వంతు కృషి చేస్తా...మీతో ఉంటూ వెంటే ఉండి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా... ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తి అయిన ఇచ్చిన హామీలు అమలు మంత్రం కావడం లేదు ..ప్రజల పక్షాన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని నిలదీస్తాం... కార్యక్రమంలో మాజీ సీడీసి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, జీవి శ్రీనివాస్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.






## ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించిన

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, డిసెంబర్ : 23**

ఆసిఫాబాద్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే అన్నారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు అసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.



## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసిన దళిత బహుజన మైనారిటీ సంఘం నాయకులు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి, డిసెంబర్ : 23**

రెబ్బెన: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేంద్ర హెూంశాఖ మంత్రి భాజపా నేత అమిత్ షా దిష్టిబొమ్మ ను దళిత బహుజన మైనారిటీ సంఘం నాయకులు దహనం చేశారు. అనంతరం దళిత,బహుజన నేతలు మాట్లాడుతూ రాజకీయ వేత్త, సంఘ సంస్కర్త, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అమిత్ షా వ్యాఖ్యలు అగ్రవర్ణ భావజాలానికి నిదర్శనమని, ఆర్ఎస్ఎస్, భాజపా అంతర్గత ఆలోచన బయటపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కోబ్రాఘడే మొండి, మాజీ జడ్పీటీసీ సభ్యులు దుర్గం సోమయ్య, వేముర్ల సంతోష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పెసరి మధునయ్య మరియు మాజీ సర్పంచ్ లు లెందుగురే గంటమేర, ముంజం రవీందర్, వేముర్ల వెంకటేష్ ,రత్నం వెంకటి మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లవుద్యా రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుర్గం దేవాజీ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు రత్నం ఆనందరావు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోడెం చిరంజీవి గౌడ్, చునార్కర్ తిరుపతి, డొంగ్రి తిరుపతి, కొండగుర్ల చెంద్రశేఖర్, సంతోష్, లెందుగురే దత్తేశ్వర్, ముంజం వినోద్ కుమార్, ఇగురపు శ్రీనివాస్ దుర్గం శివరాం మరియు బీ ఆర్ ఎస్ నాయకులు దుర్గం భరద్వాజ్, దుర్గం భిక్షపతి మైనారిటీ నాయకులు ఉభేదుల్లా మరియు అంబేద్కర్ సంఘం నాయకులు ముంజం శ్యామ్ రావు, దుర్గం రాజేష్, ముంజం సంతోష్, చునార్కర్ శ్రీనివాస్, పెరుగు వెంకటి, దుర్గం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మానికొండ చలపతిరావు గారి పుస్తకావిష్కరణ సభలో అమరయ్య గారికి సన్మానం

### సీనియర్ జర్నలిస్టు అమరయ్య కు సన్మానం

### పుస్తకావిష్కరణ సభలో

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

మిర్యాల వెంకట్రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తకావిష్కరణ సభ అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం నాడు యూసఫ్ గూఢ లోని మహమ్మద్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మేఘాలయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కొట్టు శేఖర్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని రచయిత, సీనియర్ జర్నలిస్ట్ ఆకుల అమరయ్య ఇతర జర్నలిస్టులు చందుజనార్ధన్, రామమోహన నాయుడు, సమ్మెట నాగమల్లేశ్వరరావు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత అమరయ్య మాట్లాడుతూ జర్నలిజంలో నైతికత విలువలకు కట్టుబడిన భారతీయ జర్నలిస్టులలో మానికొండ చలపతిరావు ఒకరని కొనియాడారు. మానికొండ చలపతిరావు పద్మ భూషణ్ అవార్డును కూడా తిరస్కరించారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారతీయ వర్ధమాన జర్నలిస్టులకు తెలుగులో వచ్చిన ఏకైక పుస్తకం ఎంతో ఉపయోగిపపడుతుందని చెప్పారు. మానికొండ చలపతిరావు జీవిత చరిత్ర, జర్నలిజం విలువల గురించి ప్రముఖులు అనేకమంది రాసిన దాదాపు 30 వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ సామాజిక న్యాయ విశ్లేషకులు కటారి అప్పారావు, అరవ రామకృష్ణ, మాజీ ఐఏఎస్ ఆఫీసర్ తోట గోపాలకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం మానికొండ చలపతి పుస్తకం రాసిన రచయిత ఆకుల అమరయ్యను సన్మానించారు.






# ప్రతి బుధవారం వారాంతపు సంత నిర్వహించాలి

**తెలుగు వెలుగు కూసుమంచి**

బచ్చోడు గ్రామంలో ప్రతి బుధవారం వారంతపు సంత (అంగడి )నిర్వహించాలని ఈరోజు తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో బచ్చోడు గ్రామం చుట్టూ పది గ్రామాలకు సెంటర్ గా ఉన్నందున గ్రామ అభివృద్ధి కోసం వారంతపు సంత అంగడి నిర్వహించాలని మండల రెవెన్యూ అధికారి పివి రామకృష్ణ గారికి, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి గారికి సిలార్ సాహెబ్ గారికి, బచ్చోడు గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగినది. మండల అధికారులు వెంటనే స్పందించి బచ్చోడు గ్రామంలో ప్రతి బుధవారం సంత నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సంతకు వచ్చే వ్యాపారులు కు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. నూతన సంవత్సరం 2025 జనవరి 1 తారీఖున బుధవారం నాడు బచ్చోడు గ్రామంలో సంతను ప్రారంభిస్తామని అన్నారు. ఈ సంతలో కూరగాయలు, పశువులు, మేకలు, గొర్రెలు, చేపలు, బట్టల దుకాణాలు ఇతర వ్యాపారాలు జరుగుతాయని ప్రజలందరూ బచ్చోడు గ్రామంలో జరిగే సంతకు ప్రజలు విరివిగా రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. సిపిఎం నాయకులు తాటికొండ అనంత చారి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జక్కుల యాదగిరి, సిపిఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, రజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శ్రీ రామానుజన్ జయంతి ఉత్సవాలు...

### విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు..

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

డిసెంబర్ 23.... మండలములోనితంగెడపల్లి గ్రామ పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం నాడు శ్రీ రామానుజన్ జయంతి ఉత్సవాలను. గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థినిలు గణితములోని వివిధ ఆకారాలను గుర్తులను వివిధ రంగులతో చక్కటి ముగ్గులను వేసినారు తర్వాత గుణకారము బాగా హారము కూడిక తీసివేత వృత్తము వంటి ఆకారాలను విద్యార్థుల ద్వారా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ అంజి రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు గణితము యందు ఆసక్తి కలుగుతుందని చక్కటి అభివృద్ధి సాధిస్తారని నిత్యజీవితంలో కూడా గణితం ఎంతో ప్రాముఖ్యత కలది కావున విద్యార్థులందరూ చక్కగా నేర్చుకోవాలని తెలిపినారు రామానుజం గారు చిన్న వయసులోనే గణిత శాస్త్రమందు అపారమైన జ్ఞానమును సంపాదించి ఎన్నో కొత్త విషయాలను ఆవిష్కరించి ప్రపంచానికి తెలియజేసినారని తెలిపారు తర్వాత విద్యార్థులందరికీ క్విజ్ కార్యక్రమమును నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్రావు శివలింగం రాములు మురళీకృష్ణ కల్పన పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్. దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలు ముగ్గులు వేస్తున్న దృశ్యం.




## జై జవాన్ జై కిసాన్ రైతే దేశానికి వెన్నుముక

### -సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జాతీయ రైతు దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరుపుకుంటున్నాం. రైతుల సంక్షేమం కోసం తన జీవితమంతా అంకితం చేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిగా ఈ రోజును నిర్వహించుకుంటున్నాం. గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు సంఘం భవనం వద్ద ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమంలో ఉత్తమ రైతులను మహిళా రైతులను అధికారులను గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.




# వాకిటి ముంగిళ్ళలోపండగలను గుర్తుచేసే ముత్యాల ముగ్గుల పోటీలు





**తెలంగాణ తెలుగు వెలుగు**
**ప్రతినిధి శేరిలింగంపల్లి**

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలో గల చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " లిపరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " లిఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " లిఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి, అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ (చంద్ర రాజేశ్వరరావు) ఫౌండేషన్ డైరెక్టర్ (మహిళా విభాగం) జ్యోస్యభట్ల కల్పన, ట్రెజరర్ సి ఆర్ ఫౌండేషన్ చెన్నకేశవ రావు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్తాత్రేయ నిర్మాణం కోసం భక్తులు ముందుకు రావాలి

### శ్రీ సంగమేశ్వర భజన భక్త బృందం....

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం ఆలయ ప్రాంగణంలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం భక్తులు ముందుకు రావాలని ఆలయ భజన భక్త బృందం పూజారులు జి మోహన్రావు .బి ఎన్ శంకర్రావు.బి.ఎన్.నారాయణరావుల ఆధ్వర్యంలో సోమవారం నాడు సమావేశాన్ని ఏర్పాటు చేసి తీర్మానించుకున్నారు. కోరార్షుధవానంద సరస్వతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ సంగమేశ్వర స్వామి మందిరంలో నూతనంగా ఆది గురువు శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ నిర్మాణము మరియు దత్త విగ్రహ ప్రతిష్ట జరుపుకోవాలని భక్తులందరూ సంకల్పించడం జరిగింది కావున సమస్త భక్త జనులు తన మన ధన సహాయము చే ఇట్టి ధార్మిక కార్యక్రమానికి సహకరించి దత్తాత్రేయ స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారుశ్రీ సంగమేశ్వర స్వామి భజన భక్త బృందం. కౌన్సిలర్ ఆకుల శివకుమార్. మాడుగుల సర్వోత్తమ శర్మ. మల్లికార్జున్ పూర్ణచందర్. మారే పల్లి చిన్న శివకుమార్. మునిగి మల్లేశం. సుధాకర్. రా చన్న స్వామి. అశోక్ చారి. కిరణ్. సంగమేశ్వర్ రెడ్డి. నాగు. తదితర భజన భక్త బృందం. ఫోటో రైట్ అప్. ఆలయంలో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న పూజారి జి మోహన్రావు



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శ్రీ రామానుజన్ జయంతి ఉత్సవాలు...

### విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు..

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

డిసెంబర్ 23.... మండలములోనితంగెడపల్లి గ్రామ పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం నాడు శ్రీ రామానుజన్ జయంతి ఉత్సవాలను. గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థినిలు గణితములోని వివిధ ఆకారాలను గుర్తులను వివిధ రంగులతో చక్కటి ముగ్గులను వేసినారు తర్వాత గుణకారము బాగా హారము కూడిక తీసివేత వృత్తము వంటి ఆకారాలను విద్యార్థుల ద్వారా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ అంజి రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు గణితము యందు ఆసక్తి కలుగుతుందని చక్కటి అభివృద్ధి సాధిస్తారని నిత్యజీవితంలో కూడా గణితం ఎంతో ప్రాముఖ్యత కలది కావున విద్యార్థులందరూ చక్కగా నేర్చుకోవాలని తెలిపినారు రామానుజం గారు చిన్న వయసులోనే గణిత శాస్త్రమందు అపారమైన జ్ఞానమును సంపాదించి ఎన్నో కొత్త విషయాలను ఆవిష్కరించి ప్రపంచానికి తెలియజేసినారని తెలిపారు తర్వాత విద్యార్థులందరికీ క్విజ్ కార్యక్రమమును నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్రావు శివలింగం రాములు మురళీకృష్ణ కల్పన పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్. దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలు ముగ్గులు వేస్తున్న దృశ్యం.




## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సదాశివపేట లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు ప్రతినిధి సదాశివపేట )**

జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులందరూ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులను సన్మానించడం జరిగింది మరియు రైతులు విద్యార్థులకు వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత మరియు వ్యవసాయ పనుల గురించి వివరించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్ ,కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత రెడ్డి ,స్కూల్ టీచర్లు, విద్యార్థులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



## నాగన్ పల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిభిరం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 23**

నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరుధిలోని నాగన్ పల్లి లో సోమవారం రోజున జిల్లాపశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహాకారంతో ఉచిత పశువైద్య శిభిరం మరియు మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించడం జరిగింది. పశువుల పోషణ పై అవగాహన కల్పించారు. కాలాను గుణంగా వచ్చే వ్యాదులు నివారణ టీకాలు గురుంచి తెలిపారు.కంగ్టి మండల పశు వైద్యాధికారి మరియు వెటర్నరీ అసిస్టెంట్ సూర్యకాంత్ మాట్లాడుతూ స్థానిక గోపాల మిత్ర ధ్వారా చేపట్టిన కృత్రిమ గర్భాదారణ ధ్వారా జన్మించిన మేలు జాతి దూడలను ప్రదర్శించి గోపాల మిత్ర సేవలు మరియు దూడల పోషణ గురుంచి వివరించారు. తదనంతరం సూపర్ వైజర్ తుక్కా రెడ్డి మరియు గోపాల మిత్ర రాజేందర్ రావ్ మరియు పశువైద్య సహాయకులు సూర్యకాంత్, మరియు గోపాల మిత్ర లను గ్రామ పాడిరైతులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కంగ్టి మండల గోపాలమిత్ర లు సుమంత్, రాజేందర్ రావ్,జాదవ్ మోహన్,మోహిన్,నాగ్ గొండ శివాజీ రావ్ పాటిల్, సిద్ధారెడ్డి, అంబదాస్, మారుతీ, గోవింద్ రావ్, సాయిగొండ, సందీప్ రావ్, గ్రామ ప్రజలు మరియు పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు





# మాజీ ప్రధాని పీవీ వర్ధంతి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు భారత మాజీ తొమ్మిదవ ప్రధాని పాములపర్తి వేంకట నరసింహారావు గారి 20 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

**ఖమ్మం తెలుగు వెలుగు డిసెంబర్ 23**

సంజీవరెడ్డి భవన్-ఖమ్మం ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాములపర్తి వేంకట నరసింహారావు గారు ఒక న్యాయవాది, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశారు. ఈయన బహుభాషావేత్త, రచయిత కూడా. ఈ పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి.1957 లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం. 1957 లో మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. ఇదే నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడు. 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967 లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి



పదవులు నిర్వహించాడు. ముఖ్యమంత్రిగా ఉండగా భూసంస్కారులను అమలుపరచెందుకు చర్యలు తీసుకున్నాడు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా %×చీఖజ%,మహిళా,కిసాన్,మైనారిటీ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్,కమతం రామక్రిష్ణ, జిల్లా ఓ బి సి సెల్,%×చీఖజ% ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు,నగర %శీఎఎ% సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు బోజెడ్ల సత్యనారాయణ, తూములూరి లక్ష్మి నరసింహరావు, చల్లా ప్రతిబారెడ్డి, లక్ష్మి,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు,బోయిన వేణు,బచ్చలికూర నాగరాజు,జెరిపోతుల అంజనీ కుమార్, భూక్యా సురేష్ నాయక్,వీరయ్య గౌడ్, రమణ, బండి నాగేశ్వరరావు, సరిత,బ్రహ్మారెడ్డి యాసబోయిన శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు.

## భారత రత్న పీవీకి ఘన నివాళులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 24**

భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 20 వ వర్ధంతిని పురస్కరించుకుని పీవీ సేవా సమితి హుజురాబాద్ వారు సోమవారం ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద పీవీ చిత్ర పటానికి పీవీ సేవా సమితి, సిద్దార్థనగర్ కాలనీ అధ్యక్షులు తూము వెంకట్ రెడ్డి, సాగి వీరభద్రరావు పూల మాల వేశారు. పీవి అభిమానులు కొవ్వత్తులు వెలిగించి, హుజురాబాద్ ను పీవీ పేరుతో జిల్లాను ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని నినాదాలు చేశారు. వారికి భారత రత్న పురస్కారం ఇచ్చి గౌరవించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ.... వారు ఈ దేశానికి అందించిన అత్యుత్తమ సేవలను పలువురు కొనియాడారు.కార్యక్రమంలో పీవీ సేవా సమితి, సిద్దార్థనగర్ కాలనీ అధ్యక్షులు , సాగి వీరభద్రరావు ,తూము వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి బత్తుల మనోజ్, వైద్యులు రామలింగ రెడ్డి, తొగరు విద్యాసాగర్, పీడీ రాజిరెడ్డి, సీడ్స్ సంపత్ రావు ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం, పంజాల సుధాకర్,విశ్రాంత ఉపాధ్యాయులు కాసర్ల శ్రీహరి, కర్నేకంటి సదానందం, ముక్కెర కన్నయ్య, రావుల తిరుపతి రెడ్డి, అంబరీష్, నమశ్శివాయ, చంద్రశేఖర్, పసుల స్వామీ, తనుగుల వినోద్ తదితరుల పాల్గొన్నారు..





## అగ్ని వీర్ ఉద్యోగాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.

**జనవరి 7 నుండి 27 వరకు దరఖాస్తు చేసుకోవాలి:**

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**సంగారెడ్డి, డిసెంబర్ 23:-తెలుగు వెలుగు ప్రతినిధి**

త్రివిధ దళాలలో అగ్నివీర్ ఉద్యోగాలకు జిల్లాలోని నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్ని వీరు ఉద్యోగాలకు 2005 జనవరి 1 నుండి 2008 జూలై 1వ తేదీ మధ్యలో జన్మించిన వారు అర్హులన్నారు. స్త్రీ/పురుషులు అవివాహితులై ఉండాలి. జనవరి ఒకటో తేదీ నుండి జనవరి 27వ తేదీ వరకు అగ్ని వీర్ ఉద్యోగాలకు ఆన్లైన్లో చేసుకోవాలని కలెక్టర్ కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్లైన్లో మార్చి 22వ తేదీ నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు, ఆన్లైన్ దరఖాస్తులకు %ష్ట్రజూం:/ు ఎ్రఅఅజూఫ్ట్రఋఎబ.ఎఎఋ.ఱఅ/.%వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.





## కేతకి డ్రై క్లీనింగ్ అండ్ సారీ ఫోల్డింగ్ సెంటర్ ను ప్రారంభించిన

**కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

ఈరోజు సదాశివపేట పట్టణంలోని పదవవార్డు,గురు నగర్ కాలనీ సండే మార్కెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై క్లీనింగ్ అండ్ సారీ ఫోల్డింగ్ మరియు క్లీనింగ్ కు సంబంధించినటువంటి మిషన్ సెంటర్ ను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగింది. ఇట్టి సెంటర్ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు పదవవార్డు కౌన్సిలర్ సాతాని శ్రీశైలం కలిసి తమ స్వహస్తాలతో రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఇట్టి మిషన్ ద్వారా పట్టు సారీస్, ఎంబ్రాయిడింగ్ వర్క్ ఉన్న సారీస్, ముడతలు అయినటువంటి సారీస్ ను రోలింగ్ చేసి వాటిని ముడతలు లేకుండా మరియు కొత్తవిగా రూపొందించడం జరుగుతుంది. అదేవిధంగా మరకలుగా ఏర్పడినటువంటి వస్త్రాలను క్లీనింగ్ చేయబడును. ఇటువంటి చక్కటి అవకాశాన్ని సదాశివపేట ప్రజలకు కల్పించినందుకుగాను బగిలి శ్వేత విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పులిమామిడి రాజు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ వడ్ల వీరేశం, ఆరూర్ అంజన్న, వీరారెడ్డి, నర్సింలు, చాపల హనుమంతు, అశోక్ స్వామి, చక్రపాణి, శ్రీశైలం, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.



**బసవ సమితి లో**

## ఆశ్రా ఆరవ జాతీయ సదస్సు

**ఆరవొ జాతీయ వినియోగదారుల దినోత్సవంగా పురస్కరించు కొని**

**అవార్డు గ్రహీత ముఖ్య అతిథిగా**

**అవార్డు ను ఆశ్రా ఇంటర్నేషనల్ ఆపరేషన్స్**

**యుఎస్ఏ అధ్యక్షులు హరికృష్ణ చేతుల ద్వారా అందజేసిన**

**వనపర్తి జిల్లా అధ్యక్షులు జంగ అమర్‌నాథ్**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 23 తెలుగు వెలుగు న్యూస్**

వినియోగదారుల హక్కుల సంరక్షణ సంస్థ ఆశ్రా బెంగళూరు లోని బసవ సమితి లో ఆశ్రా ఆరవ జాతీయ సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సులో ఇండియా లోని 14 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా నుంచి వనపర్తి జిల్లా అధ్యక్షులు జంగ అమర్ నాథ్ ఆహ్వానించారు. ఈ సదస్సులో బెస్ట్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్టర్ అవార్డును వనపర్తి జిల్లా ఆశ్రా అధ్యక్షులు జంగ అమర్ నాథ్ కు ఈ అవార్డు ను ఆశ్రా ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ యుఎస్ఏ అధ్యక్షులు హరికృష్ణ చేతుల ద్వారా అందజేశారు.






## నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**తెలుగు వెలుగు కూసుమంచి**

కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో మాజీ సోసిటీ చైర్మన్ వెల్లంపల్లి అశోక్ గారి తల్లి గారైన వేల్లంపల్లి నాగమ్మ గారు మరణించారని తెలుసుకొని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు గారు జిల్లా కమిటీ సభ్యులు మల్లెల హనుమంతరావుపార్టీ జండా కప్పి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజు మండల కమిటీ సభ్యులు బిక్కసానిగంగాధర్, మూడు గన్య నాయక్ పడిశాల శేషయ్య ఎస్ కే బాబు, ఉప్పయ్య, తాళ్లూరి వెంకటేశ్వరరావు మహిళా సంఘం నాయకులు తాళ్లూరు అనిత గారు జుజ్జల్ రావుపేట శాఖ కార్యదర్శి తాటి నరసింహారావు సభ్యులు శ్రీనివాస్ సంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ నీటి సరఫరా లో ఇబ్బందులు పరిష్కరించాలి

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

మిషన్ భగీరథ నీటి సరఫరా లో ఇబ్బందులు పరిష్కరించాలని ఫోరమ్ బెట్టర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో వినతి. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ని పోతిరెడ్డి పల్లి 11 వార్డ్ 12 వార్డు అనంతరెడ్డి కాలనీ, సాయి రామ్ బాలాజీ కాలనీ రెడ్డి కాలనీ ఓల్డ్ విలేజ్ వీకర్ సెక్షన్ కాలనీ కోట్లపూర్ రోడ్డు తో పాటు సంగారెడ్డి మున్సిపాలిటీలో ని పాలు ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా లో ఇబ్బందులు రావడం మూలంగా స్థానిక కాలనీ లోని గృహ ల ప్రజలు నీటి కొరకు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మిషన్ భగీరథ నీటి సరఫరా లో ఇబ్బందులు పరిష్కారించి సంగారెడ్డి మున్సిపాలిటీలో ని పోతిరెడ్డి పల్లి లోని 11,12,వార్డులతో పాటు మిగిలిన ప్రాంతాల్లో నీటి ని సరఫరా చేసి ప్రజల కు నీటి కొరత లేకుండా చూడాలని ఫోరమ్ ఫర్ బెట్టర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజినీర్ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం లో వినతిపత్రం ఇచ్చిన ఫోరమ్ ఫర్ బెట్టర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర సహా కార్యదర్శి గడ్డం పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల పోతిరెడ్డి పల్లి యువకులు శ్రీకాంత్, రమేష్, మల్లేష్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వశక్తితో ముందుకు పోవాలి

**ఎస్ ఎస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ను ప్రారంభించినచింతసాయినాథ్**

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట ) డిసెంబర్ 23..**

యువకులు ఇతరుల మీద ఆధారపడకుండా స్వశక్తితో ముందుకు పోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు.ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ సోమవారం నాడు సదాశివపేట పట్టణంలోపసుల సాయి కుమార్ %ూ ా% ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ముఖ్య అతిథులుగాహాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో యువకులందరూ ఇతరుల మీద ఆధారపడకుండా స్వశక్తితో ముందు పోవాలన్నారు. ఎస్ ఎస్ ఫాస్ట్ ఫుడ్ సాయికుమార్నుఅభినందించారు. ఈ కార్యక్రమంలో , నజీర్,వీరేశం, ఆనంద్, దప్పు నర్సిములు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ ఎస్ ఎస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్. ను ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్



## అయ్యప్ప స్వామి ఇడుముడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

శంకర్ పల్లి మండలం మొకిలా గ్రామంలో గల శ్రీ హనుమాన్ దేవాలయ ఆలయ ప్రాంగణం నందు నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి ఇడుముడి పూజా కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథితులు గా విచ్చేసి అయ్యప్ప స్వామి అయిన మన్నె వెంకటేష్ గురు స్వామిని శాలువాతో సన్మానించారు. శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాములందరికి శుభాభివందనాలు తెలియ జేశారు. తదనాతరం అయ్యప్ప స్వాములు భక్తులందరికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మన్నె పావని శ్రీకాంత్, మునిపల్లి రమేష్, తాలెల్మ రాము, సోమశంకర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఏజీపీగా గుర్రం శ్రీనివాస్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 23**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కోర్టు ఆదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ)గా గుర్రం శ్రీనివాస్ గౌడ్ ని నియమిస్తూ ప్రభుత్వ లీగల్ అఫైర్స్ సెక్రటరీ జీవో ఆర్.టి నెంబర్ 852, తేదీ 18.12.224 ద్వారా ఉత్తర్వులు జారీచేయగా తదనుగుణంగా జిల్లా కలెక్టర్ పమెల్లా సత్పతి సి3/1632/224, తేదీ 23.12.2024 ఉత్తర్వులు జారీచేశారు. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగుతారు. శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ గతంలో కూడా రెండు పర్యాయాలు ఏజీపీగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రవాణా బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ నియామకం పట్ల హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, న్యాయవాదులు గౌరు సమ్మిరెడ్డి, టి.సాయన్న, ముక్కెర రాజు, జి. లక్ష్మణమూర్తి, పి.శ్రీధర్ బాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని

## జిల్లా అదనపు కలెక్టర్ వినతి పత్రం అందించిన గిరిజన సంఘ నేతలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం జిల్లా గిరిజనుల అభివృద్ధి కొరకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కు వినతి పత్రం అందించారు. అనంతరం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాగా ఉన్న ఐటీడీఏ భద్రాచలం ప్రస్థానం జిల్లా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం విద్యా వైద్యం ఉపాధి కొరకు ఉపయోగపడట్లేదని, వెంటనే ఖమ్మంలో ఐటిడిఎ ను ఏర్పాటు చేయాలని అధికారులకు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వస్తే ఖమ్మంలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం అవుతున్న గెలిచిన ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం ఉసే ఎత్తటం లేదని ఆందోళన చేశారు. మార్చి బడ్జెట్ సమావేశాలు గల ఖమ్మంలో ఐటీడీఏకు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మూడు గన్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు హలవత్ నరసింహారావు, గుగులోత్ నరేష్ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# హలో రజక...చలో జనగామ

## 3వ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన నర్మెట రజక సంఘం

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 23**

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మూడవ మహాసభల పోస్టర్ నర్మెట్ట మండలంలో ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మినాలాపురం జలాందర్ జనగామ జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ హాజరై కుల పెద్ద మనుషులు ప్రజ్ఞాపురం అంజయ్య, కనకయ్య, నరసింహులు, శ్రీనివాస్, శ్రీధర్, సిద్ధులు, రమేష్, మల్లేష్, యాదగిరి, మేడిపల్లి శంభయ, ప్రజ్ఞాపురం కర్ణాకర్, ఇస్తారి, మల్లేష్, కర్ణాకర్ సత్యనారాయణ,పాల్గొన్నారు.




# రైతులు ఆర్థికంగా ఎదగాలని బసవేశ్వర మందిరంలో పూజలు....

## తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు

### తుమ్మలపల్లి పృథ్విరాజ్...

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి )**

రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు తెలంగాణ మందిర రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్విరాజ్ వారి సభ్యులు స్థానిక బసవేశ్వర మందిరంలో పూజలు నిర్వహించి. సంగారెడ్డి పోతిరెడ్డి పల్లెలో నిర్వహించే రైతు దినోత్సవ కార్యక్రమానికి బయల్దేరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు శివయ్య బస్వరాజ్ రామ్ రెడ్డి జలీల్ శ్రీనివాస్ రెడ్డి రాజు రాములు మల్లేశం కుమార్ నారాయణరెడ్డి వీరన్న ఇతరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్. రైతు దినోత్సవం పురస్కరించుకొని స్థానిక బసవేశ్వర మందిరంలో పూజలు నిర్వహిస్తున్న తెలంగాణ మంజుల రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ వారి సభ్యులు



# పార్టీలు మారినంత మాత్రానా చేసిన పలు అభివృద్ధి

# నిజం కాకుండా పోతుందా

ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసిన

లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చిన ఘనత కెసిఆర్

సాగునీరు కోసం,రైతు రుణ మాఫీ కోసం భరోసా కోసం

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు పడుతున్న కష్టాలు

జూపల్లి.కృష్ణారావు వి ఉత్తర ప్రగల్భాలు

యాసంగికి సాగు నీళ్ళు లేవు అనడం ప్రభుత్వ అసమర్థత

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్**

**తెలుగు వెలుగు న్యూస్,**



పాలమూరు..రంగారెడ్డి పూర్తి చేయలేని రేవంత్ రెడ్డి పొడుగు పొడుగు మాటలు మాట్లాడొద్దు సోమవారం తన స్వగృహంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు. 90శాతం పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసిన 10శాతం పూర్తి చేయలేని అసమర్థత ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని దుయ్యబట్టారు. సాగునీరు కోసం,రైతు రుణమాఫీ కోసం,రైతు భరోసా కోసం రైతులు పడుతున్న కష్టాలు కళ్ళకు కట్టినట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వివరించారు. యాసంగి సీజన్ లో ఉమ్మడి పాలమూర్ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు ఎలా ఇవ్వాలన్నదే నీటి పారుదల శాఖ మంత్రి బాధ్యత తీసుకుని నీళ్లు ఎన్ని ఉన్నాయి ఎంత స్టోరేజ్ ఉంది అని రైతులకు ముందే తెలిపాలని అన్నారు. రికార్డ్ స్థాయిలో వర్షాలు పడ్డాయి 35 రోజులు పాటు ఏడతెరిపిలేని వర్షాలు పడి పై నుండి వరద రావడం వల్ల చాలా దాదాపు 25,30 టిఎంసిల నీళ్ళు సముద్రం పాలు అయినాయి. నీళ్ల ఎలా ఒడిసి పట్టుకోవాలి తెలియదు.ఏరిగేషన్ బోర్డ్ సమావేశం పెట్టకుండా ఒక డిప్యూటీ తో ప్రకటన ఇప్పిస్తారు జూరాల లో నీళ్లు లేవు కాబట్టి యాసంగికి నీళ్ళు ఇవ్వలేమని, రామన్ పాడు వరకు మాత్రమే నీళ్లు ఇస్తామనీ చెబుతున్నారు.జూరాల నుంచి కొడనగల్ కు ఎత్తిపోతల పథకం వెస్ట్ అని ఆలోచన రహితం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కెసిఆర్ మొదలు పెట్టిన పని నుంచి నీళ్లు ఇస్తే పేరు వస్తుందని పట్టుదల అవసరం లేదు ప్రజల పక్షాన ఆలోచన చేయండి అని అన్నారు. కెసిఆర్ అంచనా ప్రకారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా బీమీ ద్వారా 2 లక్షలు, కోయిల సాగర్ ద్వారా 40 వేలు కొడంగల్ లిఫ్ట్ కాకుండా 6 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇవ్వొచ్చు అని అన్నారు. ప్రభుత్వ అసమర్థవల్ల ఇ వరద నీళ్ల లేకపోతే యాసంగి కి నీళ్లు ఉండవు అని విమర్శించారు.పక్క నియోజకవర్గం లో ఫోటోలు పెట్టుకునే సంబరం తప్ప జూపల్లికి ప్రజలకు మంచి ఆలోచన చేయాలన్న ఆలోచన లేదు అని అన్నారు.ఉత్తమ్ కుమార్ ఉత్తిత్తి మాటలు... గతంలో జూపల్లియే చెప్పాడు 1984 నుండి 2004 కల్వకుర్తి పథకం మీద కేవలం 12 కోట్లు ఖర్చు పెట్టారు అని బి ఆర్ ఎస్ లో ఉన్నప్పుడు 100 సార్లు మాట్లాడారు.కెసిఆర్,హరీష్ రావు వల్లనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి నీళ్లు ఇచ్చారాని ఎన్నో సార్లు చెప్పావు. కానీ ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని ఇస్తే రాజీనామా చేస్తావు అన్నారు. కదా రాజీనామా మీ విజ్ఞత కు వదిలిపెడుతున్నాం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి మంత్రి పదవులు అనుభవించినప్పుడు తెలియదా అప్పుడు ఎందుకు రాజీనామా చేయలేక పోయావు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి వెళ్లి మంత్రి పదవి వచ్చిన తరువాత ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు అని చెప్పడానికి సిగ్గు అనిపిస్తలేదా అని ఘాటుగా విమర్శించారు.2016 లో అప్పటి నీటి పారుదల శాఖమంత్రి హరీష్ రావు వచ్చినప్పుడు అప్పటి మంత్రి జూపల్లి మాట్లాడిన వీడియో నిరంజన్ రెడ్డి చూయించారు. గత ప్రభుత్వం హయాంలో పాలమూర్ పంటలకు నీళ్లు అందిచలేక పోవడం వల్ల పంటలు పండక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. 20 ఏండ్లు ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న మీరు కాంగ్రెస్ లో ఉంటే పని జరిగినట్లు లేకపోతే వేరే పార్టీ లో ఉంటే పనులు కానట్లు మాట్లాడడం అంటే కొంచెమైన ఇంగితం ఉండాలి కదా అని అన్నారు. జొన్నలగడ్డ రిజర్వాయర్ వద్ద అప్పటి మంత్రి జూపల్లి మీడియా సమావేశంలో మాట్లాడిన వీడియోతో అది గత పాలకులు నీళ్ల ఇవ్వలేదు అని ప్రస్తుతం చెబుతున్నారు కదా,గత ప్రభుత్వంలో మంత్రిగా వెలగబెట్టిన మీరు అసమర్తులు అన్నట్లా అని ఎద్దేవా చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతుల పథకం లో ఇ 2014 కన్నా ముందు కేవలం 4 టి ఎం సి లు ఇచ్చారని అదే కె సి ఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంవత్సరంకు 40 టి ఎం సి ల నీళ్లను ఎత్తి పోశారు రికార్డ్ ఉంటుంది. ఒక్క ఎకరాకు నీళ్లు బి అర్ ఎస్ ప్రభుత్వం ఇస్తే తాను రాజీనామా చేస్తానని చెప్పారు. మేము రాజీనామా చేయమని చెప్పము మీకు సిగ్గు అనిపిస్తే మీరు రాజీనామా చేయండి... రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు ఎంత మేలు చేసామ అన్నది ముఖ్యమంత్రి గా నీవు ఉన్నప్పుడు నేను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఉండి అందరు కలికి కదా పని చేసి నీళ్లు ఇచ్చాము కదా పార్టీ మారితే నిజాలు అబద్దాలు మాట్లాడితే ఎలా కల్వకుర్తి ఎత్తిపోతుల పథకం లో వనపర్తి నియోజకవర్గం లేదు అయిన ఒప్పించి నీళ్ళు తెచ్చామని అన్నారు.గొంతులు తెగిన పరవాలేదు అని తెలంగాణ కోసం కొట్లాడినం అని చోట మోట నాయకులు తో మాట్లాడితే ఎక్కడ ఎవరు బెదరారు అని అన్నారు.కెఎల్ఐ కింద అదనపు రిజర్వాయర్ మీద దృష్టి పెట్టండి,పాలమూర్ రంగారెడ్డి ను నీటి పారుదల శాఖ మంత్రి సందర్శించ కుండా ఏదో మాట్లాడుతారు. 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక బిఆర్ఎస్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ బిఆర్ఎస్ ఎందులో ఉన్నాడో తెలియని ఎమ్మెల్యే లు అందరు కలిసి పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతుల పథకం టన్నెల్, రిజర్వాయర్ లను పరిశీలన చేయండి ఎం చేస్తే ప్రజలకు నీళ్లు ఎలా అందించాలో ఆలోచన చేయకుండా నీళ్లు అడిగితే బట్టలు ఉడగొడుతాం అంటారు. పాలన చేస్తున్నారా లేక రౌడీ ఇజం చేస్తున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆదాయం ఎంత అప్పు ఎంత అని వనరులు ఎట్లా పెంచుకోవాలని చూసుకున్నాక ఎన్నికల హామీలు ఇవ్వాలి నోటికి వచ్చినట్లు హామీలు ఇవ్వకూడదని హితవు పలికారు. కల్వకుర్తి పథకంలో ముఖ్యమంత్రి ని ఒప్పిచి పెంచుకున్నాము కాబట్టి ఇప్పటికే ఆంధ్ర వాళ్లు ఏడుస్తున్నారు.ఈ సమావేశములో బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్,కురుమూర్తి యాదవ్,కృష్ణా నాయక్,ఎద్దుల.కరుణశ్రీ,వనం.రాములు, విజయ్ కుమార్ పృథ్విరాజ్,జనాధం నాయుడు తిరుపతయ్య,బాలరాజు నందిమల్ల.అశోక్,జహంగీర్ మాణిక్యం,చంద్రశేఖర్ నాయక్,జాత్రూ నాయక్, రాజశేఖర్, దిలీప్ రెడ్డి, మతీన్, చిట్యాల.రాము,సునీల్ వాల్మీకి, రమేష్, మంద.రాము తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ సొసైటీ ఎన్నికల్లో టి,బి,జి,కె,ఎస్ అభ్యర్థి విజయకేతనం

- వేముల శైలేష్ కిరణ్ డైరెక్టర్ గా ఎన్నిక
- విజేత ను అభినందించిన ఎంపీ వద్దిరాజు

**కొత్తగూడెం, డిసెంబర్, 23:తెలుగు వెలుగు ప్రతినిధి**

సింగరేణికి చెందిన కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగుల సహకార పొదుపు సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. హొరాహొరీగా జరిగిన ఈ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (%ది+ఖా%) అభ్యర్థిగా వేముల శైలేష్ కిరణ్ పోటీలో నిలిచారు. అందరి అంచనాలకు మించి ఎన్నికల్లో టి బి జి కె ఎస్అభ్యర్థి అత్యధిక మెజార్టీతో సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నిక్కై గులాబీ జెండాను రెపరెపలాడించిన శైలేష్ కిరణ్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారికి సొసైటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.



# జమ్మి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్నా

## కంగ్టి మండలం ఎంపీడీవో సత్తయ్య

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 23**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలని కంగ్టి మండలం ఎంపీడీవో సత్తయ్య సోమవారం అన్నారు. కంగ్టి మండలం జమ్మి కె గ్రామములో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీవో సత్తయ్య సోమవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో తో పాటు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దశదినకర్మలో పాల్గొన్న ఉన్నం బ్రహ్మయ్య

## దశ దిన కర్మ కార్యక్రమాలలో పాల్గొన్న వున్నం బ్రహ్మయ్య

**తెలుగు వెలుగు కూసుమంచి**

అనగా సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో మాటూరి సుబ్రహ్మణ్యం గారి అమ్మ కీ..శే.. శ్రీమతి మాటూరి సుగుణ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. నేడు వారి దశ దిన కర్మ కార్యక్రమంలో నేలకొండపల్లి %దీ=హా% పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్యగారు, ఖమ్మం జిల్లా %ణజమీా% డైరెక్టర్ నాగబండి శ్రీనివాస రావు గారు, ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు తాళ్లూరి సత్యనారాయణ, పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

## సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా రైతులకు ఘనంగా సన్మానం .

### - సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జాతీయ రైతు దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరుపుకుంటున్నాం రైతుల సంక్షేమం కోసం తన జీవితమంతా అంకితం చేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిగా ఈరోజు రైతు దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు సంఘం వద్ద గ్రామ రైతు సంఘం ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొని మహిళా రైతులను సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.



# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్**

**ప్రజావాణికి 114 దరఖాస్తులు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలుగు వెలుగు:**

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తెలిపారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్రగార్లతో కలిసి స్వీకరించారు.సోమవారం రోజు ప్రజావాణిలో మొత్తం (114) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈ సందర్భంగా ,క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో





వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న

**సిర్పూర్ యంఎల్ఏ డా. పాల్వాయి హరీష్ బాబు**

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి, డిసెంబర్ : 23**

కాగజ్ నగర్: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఫాతిమా చర్చిలో సోమవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి పంచడం జరిగింది. అదేవిధంగా కౌటాల మండలం విజయనగరం గ్రామములో గల చర్చిలో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో చర్చి ఫాదర్, సిస్టర్లు, భాజపా మండల అధ్యక్షులు వాను పటేల్, కుంచాల సత్తయ్య, తిరుపతి గౌడ్, లెండుగురే బాబురావు, ఆదే చందు, పాలే మహేష్, సునీల్ చౌదరి గ్రామస్తులు పాల్గొన్నారు.



# మెడికల్ షాపులు దోపిడీ అరికట్టాలి

**ఖమ్మంలో పలు ప్రైవేటు మెడికల్ షాపుల్లో సర్వే నిర్వహిస్తున్న**

**పి వై ఎల్- పి ఓ డబ్ల్యు నాయకులు.**

**తెలుగు వెలుగు ఖమ్మం**

మెడికల్ దందాపై చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడి అరికట్టాలని మరియు ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ - పి ఓ డబ్ల్యు కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా సాగుతున్న ఉద్యమంలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేట్ మెడికల్ షాపులకి వెళ్లి సర్వే నిర్వహించారు. మెడికల్ మాఫియా రాజ్యమేలుతుందని అన్నారు దీనిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకురా పోవడంతో ఇష్ట రాజ్యాంగ మెడికల్ దందా దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా ప్రైవేట్ మెడికల్ షాపుల నిర్వాహకులు మెడికల్ మాఫియా మరియు వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్న పరిస్థితి ఉందని వారు అన్నారు ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు లేని యెడల మెడికల్ మాఫియా పై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ సర్వేలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్.పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి.పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి ప్రతాపనేని శోభ పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టి ఝాన్సీ పి వై ఎల్ నాయకులు తోటా రమేష్ పాల్గొన్నారు.



# సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి ...

**భూక్యా వీరభద్రం**

**ఖమ్మం తెలుగు వెలుగు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్వ శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల 13వ రోజు సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సంపూర్ణంగా మద్దతు భవిష్యత్ పోరాటాలకు కలిసి పనిచేస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న సర్వ శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల 13వ రోజు సమ్మెకు సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ఎన్నికల హామీ ఇచ్చి సంవత్సరం అవుతున్న కనీసం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా వివరించడం సరైనది కాదని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలు మంత్రులు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి వెంటనే సమ్మెలో ఉన్న సర్వ శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే భవిష్యత్తులో సర్వ శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యను రాజకీయ సమస్యగా మార్చి ప్రభుత్వంపై అనేక రూపాల ఒత్తిడి చేసే కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. మద్దతు ప్రకటించిన వారిలో గిరిజన సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు మూడు గన్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు హలవత్ నరసింహారావు సంఘీభావంగా పాల్గొని మద్దతు ప్రకటించారు.



# రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని**

**జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ**

**తెలుగు వెలుగు ఖమ్మం**

నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ యూత్ కాంగ్రెస్ బృందం సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా చావా శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని అమలుపరుస్తూ ప్రత్యేకించి ఖమ్మం జిల్లాకు ప్రత్యేకంగా పాలేరు నియోజకవర్గం నికి ఎక్కువ నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో ముందంజలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. అనంతరం పిండిప్రోలు గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామంలోనీ పలు సమస్యల గురించి చావా శివరామకృష్ణ కి వివరించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావూరి యాకోబ్ రావు దొడ్డ గురవయ్య షేక్ జానీ షేక్ సలీం జైల రషీద్ నజీర్ జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలు 68

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగారెడ్డి, డిసెంబర్ 23 :-**

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు , అర్జీలు , ప్రజా వినతులను , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,(స్తానిక సమస్థలు ), డి పి ఓ సాయిబాబా, డి ఆర్ ఓ పద్మజ రాణి గార్ల తో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 68 దరఖాస్తులు రాగా, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈ సందర్భంగా ,క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు . ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన

**బచ్ పన్ స్కూల్ యాజమాన్యం**

**గణిత శాస్త్ర సరస్వతికి నమోనమామి.... అగణిత మానీ ' ఘనతను సదాస్మరామి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలుగు వెలుగు :**

శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (1887 డిసెంబర్ -22 %శీ% 1920) ఏప్రిల్ 2 బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప మేధావులలో ఒకరు. గణిత విశ్లేషణ. సంఖ్యా శాస్త్రం. అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న జాతీయ గణిత దినోత్సవం పురాణ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకుంటారు. 202 లో మాజి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ. గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన అసాధారణ సేవలకు నివాళు లర్పించేందుకు ఈ రోజును నియమించారు.ఇలాంటి గొప్పదినాన్ని మాబట్పన్ పాఠశాలలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.మా చిన్నారులు గణితానికి సంబంధించిన అంశాలతో ఈ రోజు . తమ ప్రదర్శనలను ఎంతో చక్కగా వివరించారు. ముఖ్యంగా - రామానుజన్ సేవలను గురించి మా విద్యార్థులు వివరించారు దీనిలో జామెట్రి పార్క్, ఫ్రాక్షన్స్, మ్యాజిక్ బోర్డ్, మెమోరీగే క్యాలెండర్, మ్యాథ్స్ స్టాల్, క్లాక్, యల్, సి. యమ్. మోడల్స్,ఫన్ గేమ్స్,మేజర్స్ ఆఫ్ టైమ్, కారెన్సీస్, ప్లేన్ షాప్స్ ఇలాంటి మారెన్నో ఆటలతో సోమవారం రోజు గొప్పగా ప్రదర్శించడం జరిగింది.బచ్ పన్ పాఠశాల కరెస్పాండెంట్ అయినటువంటి రాజ్యలక్ష్మీ, ప్రిన్సిపాల్ శ్వేత ప్రశాంతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో జాతీయ గణిత నినోత్సవాన్ని కావ్యాదలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ రోజున విద్యార్థుల తల్లిదండ్రులు గణితదినోత్సవ ప్రదర్శనకు విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలుగు వెలుగు :**

విద్యాశాఖలో విలీనం చేసి, రెగ్యులరైజ్ చెయ్యాలనే ప్రధాన డిమాండ్ తో పాటు వేతనం పెంపు, పి ఆర్ సి అమలు వంటి పలు డిమాండ్లతో 18 రోజులుగ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులని ఈరోజు పట్టణంలోని ఆర్ డి ఓ కార్యాలయం ఎదురుగ వారు నిర్వహిస్తున్న దీక్ష శిబిరం స్థలానికి వెళ్లి సంఘీభావం తెలిపిన వికారాబాద్ జిల్లా బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఉద్యోగుల సమ్మె పట్ల ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరు వారికి, వారి కుటుంబాలకి బాధని మిగిలిస్తుంది.తాము అధికారంలోకి రాగానే చిటికెలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని ప్రగల్బాలు పలికిన సి ఎం రేవంత్రెడ్డి ఇప్పుడు అవన్నీ మర్చిపోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.నిధుల కేటాయింపులో కూడా విద్యాశాఖకి ముందుగా చెప్పినట్టుగా కాకుండా తక్కువగా కేటాయించటం ఈ ప్రభుత్వానికి విద్యా వ్యవస్థ పట్ల ఉన్న నిర్లక్షానికి నిదర్శనం.విద్యాశాఖకి మంత్రివర్యులు లేని ఈ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలోని ఉద్యోగుల సమస్యలు పట్టించుకునే నాథుడు లేడు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, రామస్వామి, కృష్ణ, రాములు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాండు, మాజీ సర్పంచ్ ల సంఘం వికారాబాద్ మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, నాయకులు సత్యయ్య గౌడ్, మైనారిటీ నాయకులు ఘాయాజ్, గఫ్ఫార్ నాయకులు పడిగళ్ల అశోక్ మాజీ కౌన్సిలర్ లక్ష్మన్, మాజీ ఎంపిటిసి అల్లపురం శ్రీనివాస్, గాండ్ల మల్లికార్జున్, ఇంజనీర్ మల్లేష్, కొత్రేపల్లి ఇస్మాయిల్, కాషాయ్య, యువ నాయకులు సుభాన్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు బురాన్ పల్లి అనిల్, యువనాయకులు మంగలి ప్రవీణ్ కుమార్, శివరాం నగర్ కిషోర్, కోటాల గూడెం మహిపాల్, వీర్లపల్లి జైపాల్, వెంకట పూర్ తండా శీను, ఎన్నెపల్లి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా పీవీ నరసింహారావు 20వ వర్ధంతి.

## పూలమాలవేసి నివాళులర్పించిన పెద్ది సుదర్శన్ రెడ్డి.

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా నర్సంపేట,లక్నే పెల్లిలో దివంగత నేత, స్థిత ప్రజ్ఞుడు,బహుభాషాకోవిధుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పూర్వ ప్రధాని స్వర్గీయ శ్రీ. పి.వి నరసింహారావు 20వ వర్థంతి సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరిస్తూ, పి.వి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ. మన నర్సంపేట నియోజకవర్గ%శీ% లక్నేపెల్లి గ్రామం లో పుట్టిన బిడ్డగా భారత దేశాన్ని పరిపాలించడం తో పాటూ మన ప్రాంతాన్ని దేశ స్థాయిలో పరిచయం చేసిన పీవీ. నరసింహారావు కీర్తి ఎప్పటికీ చిరస్మరణీయం భారతదేశ మాజీ ప్రధాని, మన తెలంగాణా ప్రజలు గర్వించదగ్గ మహనీయుడు, బహుభాషాకోవిదుడు పీవీ. నరసింహారావు . తనదైన ఆర్థిక సంస్కరణలతో జాతి ఉన్నతికి బాటలు వేసిన తీరు, రాజకీయాల్లో ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆయన తత్వం, పాత్రికేయం, సాహిత్య పరిజ్ఞానం ఇలా భిన్న రంగాలపై తనదైన ముద్రవేసిన పీవీ. నరసింహారావు జీవితం, వారు చూపిన తెగువ.. నేటి తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకం. అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మాజీ సర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ బాధ్యులు మండల నాయకులు పివి ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# రంగంపేట ఎవాంజెలికల్ బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో ఆర్చి ప్రారంభ పనులను ప్రారంభించిన

## స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్.

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ నగరంలోని 11వ డివిజన్ రంగంపేట ప్రాంతంలో గల ఏవాంజెలికల్ బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో ఆర్చి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, స్థానిక చర్చి పాస్టర్ డాక్టర్ బి రవి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, సంఘ అధ్యక్షులు జి. కాలేబు, వై. జడ్సన్, కోశాధికారి జి.జాన్సన్, సంఘ పెద్దలు పి. అనిల్, కడారి అశోక్ కుమార్, 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారపు సంగీత్, 11వ డివిజన్ కాంటెస్టు గన్నారపు కమల్, ఉమెన్ ఫెలోషిప్ మెంబర్స్, యూత్ మెంబర్స్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ డాక్టర్ బి.రవి ప్రసాద్ మాట్లాడుతూ దైవికమైన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆ ప్రభువు ఆశీర్వాదాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఈ పనుల కోసం నిధులను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమకూర్చడానికి సూత్రప్రాయంగా అంగీకరిం చారని పేర్కొన్నారు.



# ప్రజావాణి కి 175 దరఖాస్తులు

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్యలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 175 దరఖాస్తులు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్లాత్ బ్యాగులను పరిశీలించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సి పి ఓ సత్యనారాయణ రెడ్డి ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సూపర్ మార్కెట్ పేరిట... ఘరానా లూటి

**ఇల్లందు శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ యజమాని విలేకరి కి ఫోన్ చేసి ఫోన్ లో తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు**

**మేమేవరినైనా చంపేశామా....? మా సూపర్ మార్కెట్ వల్ల ఎవరైనా హాస్పిటల్ పాలయ్యారా....?**

**వార్త రాసిన గిరిజన పత్రిక విలేకరికి ఫోన్ చేసి బెదిరింపులు నువ్వు ఎవ్వరిని అడిగి వార్త రాసావ్... ఎందుకు రాసావ్**

**ఉన్నా విషయాన్ని ప్రజలకు, అధికారులకు తెలియజేయడానికి మి పర్మిషన్ అవసరం లేదు**

**అయినా మీరమ్మే వస్తువులు వినియోగిస్తున్న వినియోగదారులు హాస్పిటల్ పాలైనంత వరకు , చనిపోయేంత వరకు వార్త రాయొద్ద సారు**

**విలేకరి కరవ్యవమే సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాల పై వార్త రాసి సమాజాన్ని జాగృతం చెయ్యడం**

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు ప్రతినిధి**



దుకాణ దారుడు అంటే జరిగిన తప్పును సరి దిద్దుకునే వాడు...? మళ్ళీ అలాంటి తప్పు పునరావృతం కాదని హామీ ఇచ్చే వాడు...? నాసిరకం, ఎక్సపైరి, పురుగులు పట్టిన చిరుధాన్యాలు అమ్మి మళ్ళీ ఈ పద్ధతి కర్రెక్ట్ కాదు ఇలాంటి వస్తువులు ఎందుకు అమ్ముతున్నారు...? మి సరుకులు కొని వినియోగిస్తున్న వినియోగదారుల ఆరోగ్య పాడవుతుంది అని ప్రశ్నిస్తే వార్త రాస్తే ప్రజలబెదిరింపులకు దిగడం ఏంటి...?మేము అలాగే అమ్ముతాం మీరెందుకు వార్త రాసారు..?మీరు ఎవరినడిగి వార్త రాసారు..? మా సూపర్ మార్కెట్ వల్ల ఎవరైనా హాస్పిటల్ పాలయ్యారా..? మా సూపర్ మార్కెట్ నుండి వస్తువులు కొనుగోలు చేసి ఉపయోగించిన వారు ఎవరైనా చనిపోయారా అంటూ ఎదురు దాడికి దిగడం ఏంటి..?. ఇవి మా సొంత వ్యాఖ్యలు, కవితలు, కావాలని రాసింది కాదు. శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ యజమాని వాక్యలు.శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ లో కుళ్ళిపోయిన, పురుగులు పట్టిన, ఎక్సపైరి అయిపోయిన, పాడై పోయిన వస్తువులు అమ్మకం పై ఓ విలేకరి వార్త రాస్తే సదరు విలేకరికి ఫోన్ చేసి శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ యజమాని చేసిన వ్యాఖ్యలు. అంటే ఎవరైనా వినియోగదారుడు హాస్పిటల్ పాలైతే కానీ, ఎవరైనా చనిపోతే కానీ మి సూపర్ మార్కెట్ పై వార్తలు రాయల సార్. ప్రజల శ్రేయస్సు కోరే వార్త పత్రికలు మీరు చెప్పినప్పుడే వార్త రాయల అంత వరకు మీరు ఎన్ని అరాచకాలు చేసిన, ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచన చెయ్యకుండా ఎటువంటి వస్తువులు అమ్మిన చూస్తూ ఊరుకోవాలా..? డబ్బుందనే అహంకారంతో మేము ఎవరైనా మ్యానేజ్ చెయ్యగలమనే ఆలోచన తో ఎంతకైనా తెగిస్తున్నారు.కొంతమంది నీచ బుద్ధి కలిగిన వ్యాపారస్తులు అందితే జుట్టు అందకపోతే కాలు అనే ధోరణికి దిగజారి వ్యవహరిస్తున్న తీరు పై సభ్య సమాజం మండి పడుతోంది.మి నుండి వస్తువులు కొని మి వ్యాపారాల అభివృద్ధి కి దోహద పడుతున్న వినియోగదారుల పై మీకుండే అభిమానం వారి పట్ల మీరు వ్యవహరించే తీరు ఇదేనా,వినియోగదారుల పట్ల ఇదే మి ఆలోచన అని ప్రజా సంఘాలు, వివిద పార్టీల నాయకులు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు.

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు వ్యవహరిస్తున్న శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ యాజమాన్యం తీరు, ప్రశ్నిస్తు వార్త రాసిన గిరిజన విలేకరికి ఫోన్ చేసి బెదిరింపులు అమ్మేవన్ని నాసిరకం, ఎక్సపైరి నిత్యావసర వస్తువులు, తిను బండరాలు, చిరు ధాన్యాలు వాస్తవల్ని ప్రజలకు చెప్పాలని వార్త రాసిన విలేకరి పై కేసులు వేస్తామని బెదిరింపులు. గాయత్రి యాజమాన్యం వారు మీరు నాసిరకం వస్తువులు అమ్మితే చూసుకుంటా ఊరుకోవాలా...?ప్రజల్ని వారి ఆరోగ్యన్ని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నించడం నేరమా..? వాస్తవాలు ప్రజలకు చెబితే భయ పెడతారా...?ఒక విలేకరి పై మీరు ఇంతటి బ్లాక్మెయిల్ చర్యలకు దిగితే సామాన్య జనాల పరిస్థితి ఏంటి...?మీరు అమ్మిన పచ్చి బఠాణిలాలలో పురుగులు ఉన్నా మాట వాస్తవమా కాదా..? సూపర్ మార్కెట్ ముసుగులో ఇష్టారాజ్యాంగ చేసుకుంటూ ప్రశ్నిస్తే సరి చేసుకుంటామనో లేకపోతే ఎక్సపైరి అయిపోయిన విషయాన్నీ గ్రహించలేదనో, మరోసారి ఇలాంటి తప్పు దొర్లకుండా చేసుకుంటామనో జరిగిన తప్పుని సరి దిద్దుకోవాలి కానీ ప్రశ్నించిన ఓ గిరిజన విలేకరి పై కేసులు పెడతామని బ్లాక్మెయిల్కు దిగితే ఏమన్నట్టు ఒక విలేకరి పై ఇలాంటి బ్లాక్మెయిల్కు దిగితే ఈ ఏజెన్సీ ప్రాంతంలో చదువుకొని, మరియు వెనుకబడిన వర్గాల వ్యక్తులకు మిరిచ్చే మర్యాద ఏంటో తెలుస్తుంది. కొనుగోలు దారుడు భగవంతుడి తో సమానం అని వ్యాపారస్తులు పోల్చే దేశం మనది. అలాంటిది తక్కువ ధరలకు నాసిరకం, ఎక్సపైరి అయినా వస్తువులను కొనుగోలు చేసి కోట్లు అన్యాయంగా సమాకుర్చుకున్నాం కాబట్టి మమ్మల్ని ప్రశ్నించే దమ్ము ఎవడికి ఉంది అన్నట్టు వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారు. అస్సలు తప్పు చేయనప్పుడు నాసిరకం నిత్యావసర వస్తువులు మీరు అస్సలు అమ్మక పోతే జంకు ఎందుకు...? మీరు నీతి న్యాయంగా వ్యాపారం చేస్తే భయం ఎందుకు..? ఎటువంటి వార్తలు రాసిన మీకు ఉలిక్కి పాటు ఎందుకు..? మీరు నీతి న్యాయంగా వ్యాపారం చేస్తే మి దగ్గర వచ్చే కొనుగోలు దారుడు ఆగడు కదా. మి ఉలిక్కి పాటు మీరు భయపడుతున్నా తీరు చుస్తే అస్సలు మి సూపర్ మార్కెట్ కు పర్మిషన్ ఉందా..? ట్రేడ్ రిజిస్ట్రేషన్ ఉందా...? జిఎస్టి ప్రభుత్వానికి చెల్లిస్తున్నారా...?జిఎస్టి ప్రాపర్ గా మెయింటైన్ చేస్తున్నారా...?నాసిరకం వస్తువులు, ఎక్సపైరి వస్తువులు అమ్మాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది...?వెనుకబడిన మారుమూల ప్రాంత ప్రజల అమాయకత్వాన్ని అదును చేసుకొని సూపర్ మార్కెట్ పేరుతో బిజినెస్ స్టార్ట్ చేసి తక్కువ ధరలు అని బోర్డ్ పెట్టుకొని ఇష్టారాజ్యాంగ నిత్యావసర వస్తువులు, చిరు ధాన్యాలు,చిన్న పిల్లలు తినే చిరు తిండ్లు అన్ని ఎవరు ఎలా పోతే మాకెందుకు అని మి లాభాలు చూసుకొని చేయి దులుపుకోవడం ఎంత వరకు సబబు.ఇలాంటి పురుగులు పట్టిన నాసిరకం వస్తువులు ఎందుకు అమ్ముతున్నారు అని అడిగిన కస్టమర్స్ కి చలి కాలం పురుగులు ఉంటాయి ఎం చేస్తాం అని బదులు ఇవ్వడం కొస మెరుపు.ఇలా పేరుకే సూపర్ మార్కెట్ తక్కువ ధరలు అని బోర్డు పెట్టుకొని అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం ఏంటి. పేరు మాత్రం శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ అన్ని తక్కువ ధరలు అని పెట్టుకొని ప్రజల్ని దాని ముసుగులో మోసం చేస్తూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన ఉంది మి వ్యవహారం.

# సాదా బైనమా భూముల సాగుదారు రైతులకు మోక్షం లభించేనా..?

**గత పది సంవత్సరాల నుంచి రైతుల నిరీక్షణ!**

**తెల్ల కాగితాల మీద ప్రయావిక్రయలు జరుపుకున్న రైతుల కష్టాలు తీరేనా..?**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా రేగొండ రైతులు గత కొన్నేళ్ల కిందట తెల్ల కాగితాల మీద క్రయవిక్రయాలు జరుపుకున్న సాగుదారులకు ఈ ప్రభుత్వంలోనైనా సాదా బైనామా భూములకు పట్టాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు నిరీక్షణ తప్పుతుందా అని చర్చ మొదలైంది.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ద్వారా సాదా బైనామాలకు భూ సమస్యల పరిష్కారం చేస్తామని ప్రభుత్వం ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తీసుకురావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.గత 10 సంవత్సరంలో రెండుసార్లు సాదాబైనామాల కోసం సుమారు రాష్ట్రం వ్యాప్తంగా తొమ్మిది లక్షల పైననే మీసేవ ద్వారా ఆన్లైన్ చేయించుకొని ఎదురుచూస్తున్నారు.సాదాబైనామా బుక్కుల కోసం సాగుదారుడు నిరీక్షణతో ఎదురుచూస్తుండగా ప్రభుత్వం తీపి కబురు వెల్లడించడంతో తిరిగి రైతుల్లో ఆశలు చిగురించి ఈసారైనా తెల్ల కాగితాల మీద భూముల క్రయవిక్రయాలు జరుపుకున్న వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తం అవుతున్నాయి. గత బి ఆర్ ఎస్ పాలనలోనే 2014 ముందు తెల్ల కాగితాల మీద క్రయవిక్రయాలు జరుపుకున్న వారికి పట్టా పాస్ బుక్కు అందజేస్తామనడంతో గ్రామాలలో పట్టణాలలో సందడి వాతావరణం కనిపించింది.తెల్ల కాగితాల మీద కొనుగోలు చేసిన రైతులు అమ్మిన రైతు వద్ద ప్రాధేయ పడుతూ కాగితాలను అన్ని తయారు చేసుకుని మీ సేవ కేంద్రాలలో రెండుసార్లు వేలాదిగా ఫీజులను కట్టి మరీ ఆన్లైన్ బుకింగ్ చేసుకున్నారు. సాదా బైనామ బుక్కులకు తెల్ల కాగితాల మీద కొనుగోలు చేసుకున్న కూలీలు రైతులు మహిళలు తదితరులు క్యూ లైన్లు కట్టి ఆన్లైన్ చేసుకున్నారు. రెండుసార్లు ప్రభుత్వం ఆశ చూపినట్లు చూపి సాదా బై నామ విషయాన్ని మరిచిపోవడంతో రైతులు రైతు కుటుంబాలు కన్నీటి పర్యంతం చెందారు. తమ భూములకు పట్టా పాస్ బుక్కులు వస్తాయా .. రావా అని భూములను సాగు చేసుకుంటూ ప్రభుత్వ రుణ సహాయానికి నోస్కొక కుటుంబంలో పలు ఘర్షణలకు కూడా జరిగిన సంఘటనలు గ్రామాలలో జరిగిన సంఘటనలు కనిపించాయి. తీరా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరట కొత్తగా భూభారతి, ఆర్ ఓ ఆర్ ద్వారా సాదా బైనామాల భూములకు పాత రెవిన్యూ చట్టాన్ని అమలుపరిచి గ్రామానికి విఆర్ఓ ల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు లాభం చేకూర్చాలని సంకల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు అభినందిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెవెన్యూ విధానాన్ని తీసుకురావడంతో సహా పేపర్లపై భూముల క్రయ విక్రయాలు జరిపిస్తున్న వారి కుటుంబాలలో ఆశలు చిగురించాయి. ధరణి వలన గ్రామీణ ప్రాంత రైతులతో పాటు క్రయవిక్రయాలు మీద జరుపుకున్న వారికి తలనొప్పిగా మారిందనే నేపథ్యంలో విఆర్ఓల వ్యవస్థ ద్వారా సాదాబైనామాలకు మోక్షం లభిస్తుందని ఆశల్లో ఎదురుచూస్తున్నారు. వీఆర్వో వ్యవస్థ రావడంతో సాగుదారుల రైతులను గుర్తించి నాలుగు వైపులా ఉన్న రైతులను వాంగ్మూలం ద్వారా సాదా బైనామాలకు పాస్ బుక్కులు అందించ వచ్చానే ఉద్దేశంతోనే కొత్తచట్టాన్ని తీసుకురావడం పట్ల రైతులు సంబరాలను జరుపుకుంటున్నారు. రేగొండ ఉమ్మడి మండలంలోని సాదా బైనమా ద్వారా వేలాదిమంది ఆన్లైన్ చేసుకొని నిరీక్షిస్తున్నారు.ఈసారైనా రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామా పేరట కొనుగోలు చేసిన వారి కుటుంబాలలో పాసుబుక్కుల అందించి వెలుగులు నింపేలా చేస్తారా అని వేలాది మంది



రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ సాదా బైనామా ద్వారా రైతుల కష్టాలు కూడా తీరుతాయని, ఇది పేదల ప్రజా పాలన అని, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, సొసైటీ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్, నాయినేని సంపత్ రావు,మటక సంతోష్, పుల్లూరి బాబురావు, రైతు నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, వడ్లకొండ శ్రీనివాసరెడ్డి,ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నూతన గోరికొత్తపల్లి మండలం నాయకులు సూదనబోయిన ఓం ప్రకాష్, తోకల సురేందర్ రెడ్డి తదితరు లు ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ప్రజా సేకరణలో తాము అభిప్రాయాలను కూడా చెప్పినట్లు వారు తెలిపారు.

# రైతు దినోత్సవ సందర్భంగా

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ గారిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కొరకు తన తృది శ్వాస వరకు పోరాడుతానని అన్నారు, అనంతరం సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం కార్య నిర్వహణ అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, యువ నాయకుడు బత్తుల అనిల్ కుమార్, బాలాజీ గార్డెన్స్ మ్యారేజ్ డైరెక్టర్ మహేష్ పాటిల్ గారు పాల్గొన్నారు



# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలంలో మాటూరి సుగుణ గారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు.... వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు,నేలకొండపల్లి మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎడవల్లి నాగరాజు,యువజన కాంగ్రెస్ నాయకులు సోమనబోయిన సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా నిర్వహణ

### పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో సోమవారం నాడు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలను పండగల నిర్వహించారు. పాఠశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాల నక్షత్రాలతో అలంకరించి సెమీ క్రిస్మస్ వేడుకలను ఉపాధ్యాయుల విద్యార్థుల మధ్య సెమీ క్రిస్మస్ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీసస్ గురించి సందేశం ఇచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు ప్రదర్శించిన క్రీస్తు జనన నాటక కంఠస్థ వాక్యాలు అభినయ నృత్యాలు యోసేపు మేరీ మాత వేషధారణలు క్రీస్తు పశువుల పాక అందరిని విశేషంగా ఆకర్షించాయి. పాఠశాలలో ఏర్పాటు చేసిన యేసు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మేరీ మాత పశువుల పాకలో బాలయేసుకు జన్మనివ్వడం దేవదూతలు గొర్రెల కాపర్ల ఆశీర్వాదాలు అందించడం వేగుచుక్క ప్రభు జన్మస్థానాన్ని తెలియజేపే సన్నివేశాలలో పాఠశాల ఉపాధ్యాయుల వేషధారణలతో అందరినీ అబ్బురపరిచారు. మేరీ మాత , యోసేపు, హేరోదు రాజు జ్ఞానులు, గొల్లల వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. క్రిస్మస్ తాత వేషధారణలోఉపాధ్యాయులు విద్యార్థులు చాక్లెట్లు పంచారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన క్రిస్మస్ ప్రపంచానికే పెద్ద పర్వదినం అని కరుణామయుని బోధనలను అందరికీ మార్గదర్శకమని ఆమె తెలిపారు. లోకాన్ని రక్షించడం కోసం పాపని విమోచించడం కోసం రిక్తునిగా జన్మించిన క్రీస్తు జననం యావత్ ప్రపంచానికి శుభదినం అన్నారు. ఈ శు భ దినాన్ని మా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కళ్లకు కట్టినట్లు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు అన్నారు. బాల యేసుని వేడుకలలో భాగంగా విద్యార్థులు యేసు క్రీస్తును స్తుతిస్తూ పాడిన పాటలు నన్ను భావోద్వేగానికి గురి చేశాయన్నారు. మనం తెలిసి





తెలియక చేసిన పాపాలను క్షమించడానికి ఈ భూమి మీద అవతరించిన శక పురుషుడు ఏసుక్రీస్తు అన్నారు. అందుకే డిసెంబర్ 25న క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని మనం క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకుంటున్నామన్నారు. క్రిస్మస్ పండుగ శాంతి సంతోషం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని సాటి మనిషి పై దయా కరుణ జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలని ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు. క్రీస్తు చూపెట్టిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా జీవించాలని ఆమె హితవు పలికారు. మనిషి మానవత్వంతో మసిలితే మహా పురుషుడిగా మారుతాడని ఏసుక్రీస్తు నిరూపించడం జరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థి సాటివారిపై మానవత్వాన్ని ప్రదర్శించాలని విద్యార్థులకు సూచించారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అందుకే కేటీఆర్‌ను టార్గెట్ చేశారు

**హైదరాబాద్, తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధిడిసెంబర్ 23:**

ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. కాంగ్రెస్ హామీ మేరకు ఇప్పటి వరకు ఒక్కో మహిళ కనీసం 30 వేలు కోల్పోయిందని తెలిపారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. రేవంత్ రెడ్డి పెద్దల కోసమే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. గురుకులాలు ట్రాక్‌లోకి వచ్చే వరకు ప్రభుత్వాన్ని వెంటపడుతామని స్పష్టం చేశారు. తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెడ్తున్నా... కమ్యూనిస్టులు మౌనంగా ఎందుకున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ, నామినేట్ పోస్టుల కోసమే కమ్యూనిస్టులు మౌనంగా ఉంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. పాలమూరు, రంగారెడ్డిపై సీఎం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహం కోసం కార్యాచరణ తీసుకుంటామని తెలిపారు.

**మాకు ఫ్రస్టేషన్ లేదు..**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఈడీ కేసు కక్షసాధింపులో భాగమని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా కాంగ్రెస్ సర్కార్ కేసులు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారన్నారు. అధికారం పోయినంత మాత్రాన తమకు ఫ్రస్టేషన్ లేదన్నారు. తాము పదవుల నుంచి వచ్చిన వాళ్ళం కాదని.. తెలంగాణ ఉద్యమం నుంచి వచ్చిన వాళ్ళమని తెలిపారు. కేసీఆర్ తప్పులు చేస్తే.. వాటిని సరిచేసి పాలన చేయొచ్చు.. కానీ అసెంబ్లీలో వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం సరికాదన్నారు. ధరణి స్థానంలో వచ్చిన భూభారతిపై కాలమే సమాధానం చెప్తుందన్నారు.

**ప్రభుత్వాన్ని నడిపేది వాళ్లే..**

కాంగ్రెస్, బీజేపీలు బాయ్ బాయ్ అని కేటీఆర్ కేసుతో రుజువైందన్నారు. ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ.. నడుపుతున్నది బీజేపీ వాళ్ళు అంటూ హాట్ కామెంట్స్ చేశారు. గతంలో ఏ కేసులో కూడా ఇంత త్వరగా ఈడీ కేసు నమోదు చేయలేదన్నారు. సీఎం ఢిల్లీ



వెళ్ళి బీజేపీ పెద్దలను కలిశాకనే ఫార్ములా కేసు నమోదు అయ్యిందన్నారు. ఫార్ములా రేసు కేసును రాజ్‌భవన్ నుంచి నడిపించారన్నారు. ప్రాంతీయ పార్టీలు ఉండకూడదని కాంగ్రెస్, బీజేపీల ప్లాన్ అని తెలిపారు. ఉమ్మడి ఏపీలో కూడా ఇప్పుడున్న నిర్బంధాలు లేవన్నారు. అప్పటి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిస్తే.. బతుకమ్మ కోసం ఉమ్మడి జిల్లాకు లక్ష చొప్పున ఇచ్చారని గుర్తుచేశారు.

**అల్లు అర్జున్ వివాదంపై..**

"కేసీఆరే మా బాస్. మేమంతా ఆయన సైనికులం. కేసీఆర్ బయటకు రావటం లేదనటం సరైంది కాదు. కేసీఆర్ సలహా ఇచ్చేంత గొప్ప పనులను ప్రభుత్వం చేయటంలేదు. కేసీఆర్ సూచనల మేరకే బీఆర్ఎస్ కార్యక్రమాలు నడుస్తున్నాయి. తెలంగాణ తల్లి, భూభారతిపై ప్రతిపక్షాలను నుంచి సలహాలు ఎందుకు తీసుకోలేదు?" అని ప్రశ్నించారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసమే అల్లు అర్జున్ అంశాన్ని ప్రభుత్వం వాడుకుంటోందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో సినిమాల ప్రభావం తక్కువన్నారు. ప్రతి దాని వెనుక బీఆర్ఎస్ ఉందనటం దారుణమన్నారు. అంబేద్కర్‌పై అమిత్ షా కామెంట్స్ ఖండిచాల్సిన అంశం అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# యువత క్రీడలలో రాణించాలని భారతదేశ గౌరవాన్ని ప్రపంచ దేశాలలో శిఖరాగ్రాన నిలపాలి...

## మాధవరం కాంతారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

యువత క్రీడలలో రాణించాలని భారతదేశ గౌరవాన్ని ప్రపంచ దేశాలలో శిఖరాగ్రాన నిలపాలనీ కూకట్పల్లి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు పేర్కొన్నారు. భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 100వ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ రమ్య గ్రౌండ్స్ లో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు విజేతలకు షీల్డు ప్రైజ్ మనీ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించాలని భారతదేశ గౌరవాన్ని ప్రపంచ దేశాలలో శిఖరాగ్రాన నిలపాలనీ యువతకు సందేశం ఇచ్చారు. అలాగే ప్రభుత్వం యువతను క్రీడల వైపు మళ్ళించడానికి గ్రౌండ్లు తగినంతగా ఏర్పాటు చేయాలని వాటిని శుభ్రంగా ఉంచాలని కోరారు. యువత ఆడుకోవడానికి సరైన ఆట స్థలాలు లేక పెడదారులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్స్ కి ఎక్కువ అలవాటు పడి గ్రౌండ్స్ కి రాకుండా శారీరక దృఢత్వం కోల్పోతున్నారన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ కి అధిక సంఖ్యలో యువత పాల్గొనడం శుభపరిణామం అన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేసి యువతలో మరింత స్ఫూర్తిని ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ భారత్ అభియాన్ సభ్యులు కర్ర గోపి శ్రీకర రావు, వినోద్, పవన్, గురు ప్రసాద్, ప్రేమ్ కుమార్, వీరాచారి, సత్యనారాయణ, సూరిబాబు, గణేష్, శేఖర్, సన్నీ,రవి, రేవతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.




# మహా పడిపూజ కార్యక్రమానికి రావలసిందిగా ఎంపీ ఈటెల రాజేందర్ ను ఆహ్వానించిన

## వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం లో డిసెంబర్ 31వ తేదీన నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాన్ని అందజేస్తూ శాలువాతో సత్కరించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ హరిహర పుత్రుడు శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి తప్పకుండా హాజరు అవుతానని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కాలభైరవుని అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

సదాశివపేట మండలం ఆరూరు గ్రామంలో నెలకొన్నటువంటి శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో ఈ రోజు మార్గశిర అష్టమి కాలభైరవుడు అవతరించినటు వంటి పవిత్రమైన రోజును పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన మిత్ర బృందంతో కలిసి కాలభైరవునికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, కూష్మాండ దీపారాధన చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ భగవత్ కార్యక్రమముల వలన సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కాలభైరవుడిని ప్రార్థించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శివ కుమార్ గురు స్వామి, రవి కుమార్ గౌడ్, వీరన్న, పెంటయ్య, వీరా గౌడ్ స్వాములు, తాలెల్మ రాము, నర్సింలు గోల్డ్ స్మిత్, అనిల్ రాగం, సోమశంకర్ మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



# కార్యకర్త మృతి.. ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**తెలుగు వెలుగు పెబ్బేరు**

పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రం రెండో వార్డు కార్యకర్త వేముల బాలస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మెగారెడ్డి మానవత దృక్పథ్యంతో స్పందించి ఆర్థిక సహాయాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి జయవర్ధన్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,కౌన్సిలర్ అక్కమ్మ సీనియర్ నాయకులు బుర్రమోని రాములు,దయాకర్ రెడ్డి గౌని యుగంధర్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంధం సునీల్ కుమార్, వినయ్ లా చేత 5000 రూపాయలను ఆర్థిక సహాయం వారి కుటుంబం సభ్యులకు అందజేశారు.



# సీఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన

## మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలుగు వెలుగు :**

గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో క్రీడలలో ప్రతిభ ఉన్న వారిని పల్లె నుంచి ప్రపంచ స్థాయికి ప్రోత్సహించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరున సీఎం కప్ క్రీడలునిర్వహించడం జరిగిందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. గత 16వ తేదీన వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్లో ప్రారంభమైన ఈ క్రీడలు..డిసెంబర్ 23 వరకు నిర్వహించడం జరిగింది.సోమవారం రోజు ముగింపు కార్యక్రమం సందర్భంగా చైర్ పర్సన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఆటలను తిలకించారు. సీఎం కప్పులో జిల్లా నుంచి దాదాపుగా 3,000 మంది పాల్గొనడం జరిగింది. వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్, బాక్సింగ్ తో పాటు వివిధ రకాల అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 27వ తేదీన రాష్ట్రస్థాయిలో జరిగే సీఎం కప్ పోటీలకు పంపడం జరుగుతుందని చైర్ పర్సన్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముక్తహార్ షరీఫ్, డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# శంసిగూడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శే లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పాల్గొని కాలనీ డివిజన్ లో గల షంషీ గూడ ఇంద్రా హిల్స్ స్నేహ మోడల్ స్కూల్ లో సోమవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా కుకట్పల్లి యం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు హాజరై ప్రత్యేక ప్రార్థనలు ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, ఎర్రవల్లి సతీష్ రావు, స్కూల్ కరస్పాండెంట్ ఎం.రాజు, ప్రిన్సిపాల్ ఎం.మమతరాజ్, శామ్యూల్, పాస్టర్ హారిస్,పాస్టర్ ఇజ్రాయెల్, ఎం.స్నేహ రాజ్, ఎం.నిఖితా రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలి...

## కార్పొరేటర్ రోజా దేవి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలనీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని హనుమాన్ నగర్, వివేకానంద నగర్ కాలనీలలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీవరేజ్ లైన్స్ సరిగా లేవని మురుగునీరు ఇంటి లోపలికి వస్తుందని కార్పొరేటర్ దృష్టికి తీసుకువస్తే జిహెచ్ఎంసి ఏఈ నికిల్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సిసి రోడ్ నీ నాణ్యతతో వేసి క్యూరింగ్ చేసి వీలైనంత తొందరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అలాగే సివరేజ్ లైన్స్ మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ, ఎర్రన్న, వెంకటయ్య, కాసిం, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# సెంట్ యాంతోనీస్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...

## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రార్థనలు చేసిన తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

సికింద్రాబాద్ మెట్టుగూడ లోని సెయింట్ ఆంథోనీస్ చర్చిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పాశం జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ బాడీబిల్డర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కపిల్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసిన అనంతరం వికలాంగులకు అన్నదాన కార్యక్రమం తో పాటు వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతి నగర్ గౌడ సంఘం అధ్యక్షుడు గంట శ్రీనివాస్ గౌడ్, సుబ్బు నాయుడు, మల్లారెడ్డి, సలీం, రామారెడ్డి ,రమాదేవి, కిరణ్మై, సువర్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ప్రధాని దివంగత నేత పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయం...

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

భారతదేశ హార్థిక సంస్కరణల రూపకర్త మాజీ ప్రధానమంత్రి దివంగత నేత పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయమని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. పి.వి. నర్సింహా రావు 20 వ, వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్ లోని పి.వి. జ్ఞాన భూమి వద్ద తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పి.వి. ప్రభాకర్ రావు, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతదేశ తెలుగు ప్రజలు గర్వించదగ్గ నాయకుడు పి.వీ నరసింహారావు అన్నారు. తెలంగాణ పల్లె నుంచి దేశ ప్రధానిగా అంచెలంచెలుగా ఆయన ఎదిగిన తీరు ఆదర్శ నీయమని, దేశానికి ఆయన అందించిన సేవలు మరువ లేనివని అన్నారు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవి అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగు వానిగా పీ.వీ నరసింహారావు సేవలందించడం మనందరికీ గర్వకారణమని, ఆయన రక్షణ, విదేశాంగ, హోం శాఖా మంత్రిగా, ముఖ్యమంత్రిగా, బహు బాషా వేత్తగా, రచయితగా, న్యాయ శాస్త్ర కోవిదులు, అపర చాణక్యుడిగా పేరుందారని పేర్కొన్నారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత ఆయన సొంతం అన్నారు. భారత ఆర్థిక సంస్కరణలకు పితామహుడిగా పేరొందిన మేధావి అని, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ



గరిష్ట పరిమితి చట్టాన్ని, భూ సంస్కరణలు అమలు చేసి మిగులు భూములు పంచిన ఘనత పీవీ దే అన్నారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా గురుకుల పాఠశాలలు విద్యారంగానికి ఎనలేని సేవలు అందించి, విద్య వ్యవస్థ పటిష్ట పరిచి ఇంత ఉన్నత స్థాయికి రావడానికి ప్రధాన కారణం ఆయనే నని, పీవీ కీర్తిని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఆయన ఆలోచన విధానాలు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు దోహదపడతాయని సత్యం శ్రీరంగం అన్నారు.

# అన్నపురెడ్డిపల్లి శివాలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని మహా అన్నదానం........

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 23( తెలుగు వెలుగు ప్రతినిధి)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేకాలు, గోత్రనామార్చన, కార్యక్రమాలు వైభవంగా ఆలయంలో నిర్వహించబడి అనంతరం అన్నదాన కార్యక్రమాలు అబ్బగూడెం గ్రామస్తులు వడ్డెబోయిన చెన్నారావు, రమాదేవి దంపతులు గాయత్రి పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో అన్నదానాన్ని నిర్వహించి ఉన్నారు. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో సుదూర ప్రాంత భక్తులు విచ్చేసి మహా ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులై ఉన్నారు. భక్తులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవస్థానం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు





# కూకట్పల్లి ఏ వి బి పురంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి డివిజన్ ఏ వి బి పురం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కూకట్పల్లి డివిజన్ కార్పొరేటర్ కంటెస్టెంట్ రామోజు శివ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ అరవింద్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాతూరి వెంకట్రావు, సిద్దయ్య, వెంకటేష్, శ్రీధర్, రాంబాబు, భీం , సీత, హరిబాబు, చిన్న నరసింహ, శ్రీనివాస్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ చేవెళ్ల సీనియర్ నాయకులు సాయిరామ్, సందీప్, సిరాజ్, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.



# జిన్నారం మండలం నల్తూరు గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపాలి

## కలెక్టర్కు విన్నవించిన

## జిన్నారం మండలం నల్తూరు గ్రామస్తులు

## పటాన్చెరువు శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారికి వినతి పత్రం అందించిన నల్తూరు గ్రామస్తులు

**డిసెంబర్ 23 సంగారెడ్డి. తెలుగు వెలుగు ప్రతినిధి**

జిన్నారం మండలం నల్తూరు గ్రామాన్ని మున్సిపాలిటీ పరిధిలో కలపాలని ఆ గ్రామస్తులందరూ కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని సమర్పించారు. కొందరు వ్యక్తులు మా గ్రామాన్ని మున్సిపాలిటీ పరిధిలో కోల్పోకుండా అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రకటించిన గ్రామాల్లో నల్తూరు గ్రామం కూడా ఉన్నదని , నల్తూరు గ్రామం గ్రామపంచాయతీ గానే ఉండాలని దురుద్దేశం తో అడ్డుకుంటున్నారని మా యొక్క నల్తూరు గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపి అభివృద్ధి వైపు నడపాలని సభ్యులు కోరామని, మరొకసారి జిల్లా కలెక్టర్ దృష్టికి మా సమస్య పరిష్కరించాలని నల్తూరు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, నల్తూరు గ్రామస్తులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.







# ఏనుగల్ గ్రామంలో కార్డెన్ సర్చ్ ప్రోగ్రాం నిర్వహించిన

## మామునూరు ఏసిపి తిరుపతి

## పర్వతగిరి సీఐ రాజగోపాల్

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో కార్డెన్ సర్చ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కమిషనర్ అంబర్ కిశోర్ జా ఐపిఎస్ ఆదేశానుసారం ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పర్యవేక్షణలో మామునూరు ఏసిపి తిరుపతి పాల్గొని మరియు మామునూరు సబ్ డివిజన్ పోలీసులు పాల్గొని ప్రజలందరికీ సైబర్ క్రైమ్ గంజాయి మరియు ఇతర నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగింది ఇందులో భాగంగా 20 వాహనాలను పేపర్లు లేని వాటిని సీజ్ చేయడం జరిగింది మరియు అక్రమంగా మద్యం మరియు పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు





# సమభావం కు ఇల్లే పునాది కావాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి**

వేల ఏళ్ల నాటి మను సంస్కృతి భారతీయ సమాజాన్ని నేటికీ పీడిస్తూనే వుంది. 'స్త్రీ ఎప్పుడూ తండ్రి, భర్త, కొడుకు సంరక్షణలోనే వుండాలని, వేధించి హింసించే భర్తను కూడా పూజించాలి' అనే పురుషాధిక్య భావజాలాన్ని నేడు కూడా చలామణీ చేసేందుకు మనువాదులు యత్నిస్తున్నారు. దానికి నిదర్శనమే నేటికీ కొనసాగుతోన్న లింగ వివక్ష. స్త్రీ పట్ల సమాజం ఎంత అమానవీయంగా ప్రవర్తిస్తోందో తెలుపుతూ? 'నువ్వు ఆడదానివి, గీత దాటకూడని దానివి, మచ్చపడితే మాయని దానివి' అంటుందని చెబుతారు అబ్బూరి ఛాయాదేవి. ఈ మచ్చలు, గీతలు స్త్రీలకే గాని పురుషులకు లేవంటుందీ సమాజం. ఈ సమాజంలో అమ్మాయిలకు అడుగడుగునా అవరోధాలే.. వారి కదలికలపై ఎన్నో ఆంక్షలు, నిర్బంధాలు. పాప-బాబు, అమ్మాయి-అబ్బాయి, మహిళ-పురుషుడు అన్న ఈ పదాల మధ్య గీతలు చెరిపేసి, సమానం అని చెప్పాలనుకున్నా, పురుషాధిపత్య భావజాలం ఏదోఒక రూపంలో మొలకెత్తుతూనే వుంది. ఇంట్లో కనీసం ఒక్క మగపిల్లాడైనా వుండాలని కోరుకునే భావన బలంగా వేళ్లూనుకుని వుంది. అమ్మాయిలైతే పెళ్లి తర్వాత అత్తవారింటికి వెళ్లిపోతారు, అదే అబ్బాయిలైతే వృద్ధాప్యంలో తమను చూసుకుంటారని, అండగా వుంటారని తల్లిదండ్రులు భావిస్తుంటారు. కానీ, కొడుకు కంటే కూతురే నయమని అనుభవం చెబుతోంది. సమాజం అన్ని రంగాల్లోనూ మారుతున్నా అమ్మాయిలు-అబ్బాయిల పెంపకం విషయంలో మాత్రం పెద్దగా మారలేదు. కుటుంబానికి స్త్రీ పురుషుల ఇద్దరి అవసరం ఉంటుంది. బండికి రెండు చక్రాల వంటి వారు. కానీ సమాజం వారిని వేరు చేసి చూస్తె?ంది. ఈ తరహా విభజన ప్రాథమిక పాఠ్యాంశాల నుంచి సాహిత్యం వరకూ, సీరియళ్ల నుంచి సినిమాల వరకూ అబ్బాయిలకు ప్రాధాన్యతనివ్వడం చూస్తూనే వున్నాం. విద్యలోనూ వివక్షతే. మగపిల్లలను బయట చదువులకు పంపించే తల్లిదండ్రులు ఆడపిల్లలను పంపడానికి సంకోచిస్తారు. ఎవరో ఒకరినే చదివించాల్సిన పరిస్థితివుంటే అబ్బాయిలకే ప్రాధాన్యతనిస్తారు. పిల్లల పుట్టుక దగ్గర నుంచి పెంపకం వరకూ ఈ వివక్ష అడుగడుగునా కొనసాగుతూనే వుంది. గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే పిండ దశలోనే అంతమొందిస్తున్నారు. 'జనాభా లెక్కల్లో స్త్రీలకంటే పురుషుల సంఖ్యే ఎక్కువ' అని కేంద్ర ప్రభుత్వం గత వందేళ్లుగా నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదికలు చెబుతున్నాయి. ఇదంతా పురుషాధిపత్య భావజాల ఫలితమే. స్త్రీలను మగవారు తక్కువ చేసి చూడటం ఇంటి నుంచే మొదలవుతుంది. కాబట్టి ముందు తల్లులు మారాలి. అమ్మాయిల పట్ల కఠినత్వం కాకుండా, మార్ధవం అబ్బాయిల్లో జీర్ణించుకునేలా పెంచడం తల్లిదండ్రుల బాధ్యత. అమ్మాయి, అబ్బాయి సమానమేనన్న భావన ఇంటి నుంచి, చిన్న వయసు నుంచే మొదలవ్వాలి. అది తల్లిదండ్రుల బాధ్యత. ఇంటర్నెట్ యుగంలో సోషల్‌మీడియా, ఏఐ వంటి మాధ్యమాలు అందుబాటులో వున్న నేపథ్యంలో టీనేజ్ పిల్లల భావోద్వేగాలను నిశితంగా గమనిస్తుండాలి. ఒకవైపు కార్పొరేటీరణ, మరోవైపు మనువాదం నేర్పిన సనాతనధర్మం పురుష మెదళ్లలో చెత్తలా పేరుకుపోతోంది. ఈ చెత్తను తొలగించే బాధ్యత ఇంట్లో తల్లిదండ్రులది, పాఠశాలలో ఉపాధ్యాయులది. ఇంట్లో తల్లిని, చెల్లినీ గౌరవించడం నేర్పాలి. బయటి స్త్రీలకు కూడా అంతే గౌరవ మర్యాదలివ్వాలి. పాఠ్యాంశాల్లోనూ అమ్మాయి-అబ్బాయి సమానమన్న భావన పాదుకొల్పాలి. ఆ దిశగా అబ్బాయిలను పెంచాలి. వారి మానసిక వికాసానికి తోడ్పడాలి. వంట చేయడం, ఇల్లు తుడవడం వంటివి కేవలం అమ్మాయిల పని మాత్రమే కాదు, అబ్బాయిలూ నేర్వాలన్న విజ్ఞత తల్లిదండ్రులే నేర్పాలి. ఇంటి పనంటే ఇంతులది కాదని చెప్పాలి. అమ్మాయిలతో పాటు అబ్బాయికీ అంట్లు తోమడం అలవాటు చేయాలి. అబ్బాయిల పెంపకంలో ఈ తరహా మార్పు అత్యవసరం.

# భూభారతి..శ్రీరామరక్ష

## వనపర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమయ్య సాయిరెడ్డి

**తెలుగు వెలుగు పెబ్బేరు**



భూ సమస్యల పరిష్కారాని కి తీసుకువచ్చిన భూభారతి బిల్లు ప్రజా ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని భూ భారతితో అనేక ఏళ్లుగా పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వనపర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమయ్య సాయి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి రైతుల భూ సమస్యలు తీర్చకపోగా అనేక సమస్యలు తెచ్చిందని విమర్శించారు. దీంతో పదేళ్లుగా రైతులు తీవ్రంగా ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సీఎం రేవంత్ రెడ్డి ,చెప్పినట్టుగానే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ధరణి రద్దుచేసి రైతుల సమస్యలు తీర్చేలా భూ భారతిని తీసుకొచ్చారని తెలిపారు.

# బెజ్జూర్ మండలం పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, డిసెంబర్ : 23**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ లంబాడీగూడా గ్రామ పంచాయతీకి చెందిన రైతులు భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో ఐటిడిఎ పి ఓ కుష్బూ గుప్తాను కలిసి వినతి పత్రం అందజేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోవడంతో పోడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాలో అటవీ అధికారుల దౌర్జన్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయి అని, పోడు దారుల పైన దాడులు చేస్తున్నారు అని, వెంటనే ప్రభుత్వము స్పందించి పోడు రైతులకు పట్టాలు అందించాలని, అటవీ అధికారుల దాడులను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆత్రం సకారం, కోరిత శ్రీనివాస్, మారయ్య, కుమురం లచ్చయ్యతదితరులు పాల్గొన్నారు.



# పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 22 తెలుగు వెలుగు:**

ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళు లర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.



# అమెరికాలో అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి

**హైదరాబాద్, డిసెంబర్ 22 తెలుగు వెలుగు:**



అమెరికాలో ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాల కోసం యూఎస్ వెళ్లిన పలువురు విద్యార్థులు అక్కడ జరిగిన ప్రమాదాల్లో మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన 25 ఏళ్ల బండి వంశీ గతేడాది జులైలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ మిన్నెసొటాలో పార్ట్‌టైం జాబ్ చేస్తూ.. ఎంఎస్ చదువుతున్నాడు. అయితే, అతడు ఆదివారం తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కారులో శవమై కనిపించాడు. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న హన్మకొండ జిల్లాకు చెందిన యువకులు ఆదివారం ఉదయం వంశీ మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వంశీ మృతితో మాదన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## బొంరాస్ పేట కేసులో ముందస్తు బెయిల్

## షరతులతో బెయిల్ ఇచ్చిన హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్23తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బొంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. కాగా, ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాగా, నవంబర్ 11న కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు సేకరించేందుకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి చేశారంటూ 24 మంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లకు కుట్ర చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్, సురేశ్ అనే మరో వ్యక్తిని సైతం అరెస్టు చేశారు. రైతులు, ఎమ్మెల్యేను చర్లపల్లి, సంగారెడ్డి జైళ్లకు తరలించారు. దీనిపై తెలంగాణ హైకోర్టును మాజీ ఎమ్మెల్యే ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం 24 మంది రైతులతోపాటు పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. డిసెంబర్ 19న ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కాగా, తాజాగా మరో కేసులోనూ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.



### క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన

# ఒకే ఒక సీఎం కేసీఆర్

## ప్రతీ క్రిస్మస్ వేడకల్లో గిఫ్టులు

## బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం : హరీశ్‌రావు

**మెదక్,డిసెంబర్ 22 తెలుగు వెలుగు:**

క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రతి క్రిస్మస్‌కు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారని చెప్పారు. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మెదక్ చర్చి వందేండ్ల వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేండ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతున్నదని చెప్పారు.కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు. చర్చి నిర్మాణాన్ని ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారని, 1924 డిసెంబర్ 25న పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 1914లో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించారు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించారు. అలా వారిచేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చారు. చారిత్రాకమైన ఈ చర్చి మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ గారు ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్‌ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్. క్రిస్మస్ డే మరుసటి రోజు జరుపుకునే బాక్సింగ్ డేను సెలవుగా ప్రకటించారు. అంటే డిసెంబర్ 25తో పాటు 26న కూడా ఘనంగా పండుగ జరుపుకునేలా రెండు రోజులు సెలువు ఇచ్చారు. ప్రతి క్రిస్మస్ పండుగ నాడు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారు. కేసీఆర్.. ఒక్క మతమని కాదు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ఇలా అన్ని మతాలను సమానంగా గౌరవించి, వారు సంతోషంగా జీవించేలా చూశారు. అన్ని వర్గాలు బాగున్నాయి కాబట్టే హైదరాబాద్, తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వం అనడానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయం. ప్రజలందరికి సుఖ శాంతుల కలగాలని ఆ యేసును ప్రార్థిస్తున్నాను. మరొక్కసారి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాంక్షలు తెలుపుతున్నాను.' అని హరీశ్ రావు అన్నారు.



# ఆర్.టి.సి రిటైర్డ్ ఉద్యోగినీ పరామర్శించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 23 తెలుగు వెలుగు న్యూస్**

ఆర్.టి.సి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రామ్ రెడ్డి సతీమణి ఇటీవల గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి(నాగవరం)వెళ్లి పరామర్శించారు. బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,తదితరులు ఉన్నారు.



# అల్లు అర్జున్ ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్..

## దీపాదాస్ మున్షీను కలిసిన బన్నీ మామ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఎపిసోడ్ తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ వ్యవహారంలో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను ఇవాళ(సోమవారం) కలిశారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ విషయంపై మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. గాంధీభవన్‌లో తమ ప్రెస్‌మీట్ జరుగుతుండగా అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి ఇక్కడకు వచ్చారని తెలిపారు. ఆయన బయటకు వెళ్లిపోయాక తనతో ఫోన్‌లో మాట్లాడారని తెలిపారు. మళ్లీ వచ్చి తనను కలుస్తానని చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి తన పాత మిత్రుడు, కాంగ్రెస్ వాది అని తెలిపారు. చంద్ర శేఖర్ రెడ్డితో తప్పకుండా మాట్లాడుతానని.. ఏదైనా విషయాలు ఉంటే చర్చించుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిందని, ఆమె కుమారుడు ఆస్పత్రిలో ఉన్నారని తెలిపారు. ఈఘటన తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో %ూ%11గా ఉన్న అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ విషయంపై రాజకీయ లబ్ధి పొందేందుకు తెలుగు చిత్రసీమ చరిత తెలియనివాళ్లు మాట్లాడుతున్నారని అన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఆయనకు తెలవదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు కూడా అడ్డగోలుగా ఈ విషయంపై మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తెలుగు చిత్రసీమకు, కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధం వీళ్లకు తెలుసా అని ప్రశ్నించారు. తెలుగు చిత్రసీమ హైదరాబాద్ ఎలా వచ్చిందో వీళ్లకు తెలుసా అని నిలదీశారు. పుష్ప- 2కు కూడా వెసులుబాటు ఇచ్చింది తమ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. రాజకీయ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని మహేష్ కుమార్ గౌడ్ హితవు పలికారు..



# అంగరంగ వైభవంగా పివి సింధు పెళ్లి

## ఉదయపూర్ వేదికగా ఒక్కటైన జంట

## నేడు హైదరాబాద్‌లో వివాహ విందు

**హైదరాబాద్,డిసెంబర్23తెలుగు వెలుగు:**

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు.కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ? 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది.ఆదివారం రాత్రి 11.20 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్ సాగర్ లేక్‌లోని సుందరమైన రాఫెల్స్ హోటల్‌లో మూడుముళ్ల బంధంతో ఈ జంట ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖుల నడుమ వీరి పెళ్లి వేడుక జరిగింది. ఈ పెళ్ళికి కేంద్రసాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని దీవించారు. అందుకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.



# డ్యామిట్ ..కథ అడ్డం తిరిగింది!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణలో ఇకపై ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవు. సినిమా టికెట్ల ధరలూ పెంచేది లేదని తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన ఈ

ప్రకటన ఎందుకు చేశారో కూడా తెలిసిందే. ఇప్పుడు ఈ అంశమే తెలుగు రాష్ట్రాలలో హాట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన.. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్.. తరువాత సినీ స్టార్ల ఇళ్లపై దాడులు ఇటు ఇండస్ట్రీలో, అటు జనంలో కూడా చర్చనీయంగా మారాచి. టికెట్ రేట్లు పెంచేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం సంక్రాంతి సినిమాల వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు.డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన పుష్ప2 సినిమాకు ఏ ప్రభుత్వమూ ఇవ్వని విధంగా తెలంగాణ సర్కారు టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చింది. అంతేకాదు, విడుదలకు ముందు రోజు అంటే డిసెంబరు 4న పెయిడ్ ప్రీమియర్ షోలకూ అనుమతి ఇచ్చింది. సదరు షోకు టికెట్ ధరకు అదనంగా రూ.800 పెంచుకునేలా వెసులుబాటు కల్పించింది. దీంతో సాధారణ థియేటర్‌లో టికెట్ ధర రూ.1000 దాటిపోగా, మల్టీప్లెక్స్‌లలో పన్నులతో కలిపి రూ.1200లకు పైనే అయింది. అలాగే, విడుదలైన రోజు నుంచి నాలుగు రోజులు ఒక్కో టికెట్ ధర దాదాపు రూ.500 వరకూ ఉంది. దీంతో 'పుష్ప2' భారీగా వసూళ్లు రాబట్టింది. తొలి రోజు అత్యధికంగా రూ.294 కోట్లు వసూలు చేసి చరిత్ర సృష్టించింది. ఇప్పటికే రూ.1500 కోట్లకు పైగా వసూలు చేసిందని అంటున్నారు. ఇక్కడి వరకూ బాగానే ఉంది. తరువాతే డ్యామిట్ కథ అడ్డం తిరిగింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగానే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు కూడా వచ్చారు. ఈ ఘటనపై ప్రతి పక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయటం, అల్లు అర్జున్‌ను పరామర్శించేందుకు ఆయన ఇంటికి సినీతారలు క్యూ కట్టడం వంటి ఘటనలపైనా సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలోనే అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటన, తదనంతర పరిణామాలపై తీవ్రంగా స్పందించారు. థియేటర్ వద్ద జరిగిన విషాదకర ఘటన విషయంలో అల్లు అర్జున్ సహా, సినీ ప్రముఖులు కనీసం మానవీయ కోణంలోనూ స్పందించలేదని అన్నారు. సామాన్యుల ప్రాణాలు పోతున్నా సరే ప్రత్యేక సదుపాయాలు కల్పించాలంటే మాత్రం కుదరదని స్పష్టంచేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ విషయాన్నే ధ్రువీకరించారు. దీంతో రాబోయే సంక్రాంతి సినిమాలపై ప్రభుత్వ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది.సంక్రాంతికి వినోదాల విందును పంచడానికి పలు చిత్రాలు రెడీ అయ్యాయి. ఈ ముగ్గుల పండగకు మొదటగా ప్రేక్షకులను పలకరించే చిత్రం 'గేమ్ ఛేంజర్'. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జనవరి 10న విడుదల కానుంది. దాదాపు రూ.450 కోట్ల భారీ బడ్జెట్‌తో దిల్‌రాజు ఈ మూవీని నిర్మించారు. 'పుష్ప2'కు ఇచ్చినట్లే స్పెషల్ ప్రీమియర్‌కు అనుమతి లభిస్తుందని,




టికెట్ ధరల పెంపుతో పాటు, బెనిఫిట్ షోలకు అనుమతి వస్తుందని చిత్ర బృందం అందుకు తగిన ఏర్పాట్లకు సిద్ధమవుతూ వస్తోంది. 'పుష్ప2'ను దాటేలా వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని అంచనాలు కూడా వేశారు. అయితే, ఇప్పుడు తెలంగాణ సర్కారు ప్రకటనతో 'గేమ్ ఛేంజర్' వసూళ్లు తారుమారయ్యే పరిస్థితి నెలకొంది. బెనిఫిట్ షోల సంగతి పక్కన పెడితే, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని ప్రభుత్వం చెప్పడం ఒకరకంగా షాక్ ఇచ్చినట్లే. మరోవైపు అటు సీఎం ప్రకటన, ఇటు అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌తో ఈ అంశం మరింత హీటెక్కింది. ఈ పరిస్థితుల్లో టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చే అవకాశం లేనట్లే. 'గేమ్ ఛేంజర్'తో పాటు ఈ సంక్రాంతి బరిలోకి దిగనున్న మరో మూవీ 'డాకూ మహారాజ్'. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ మూవీ టికెట్ ధరల పెంపునకు కూడా అవకాశం ఉంటుందని భావించారు. తాజా నిర్ణయంతో వసూళ్లు ఆశించిన స్థాయిలో వచ్చే అవకాశం లేదంటున్నారు.

బాలకృష్ణ గత చిత్రం 'భగవంత్ కేసరి' ఫుల్ రన్‌లో దాదాపు రూ.130 కోట్లు వసూలు చేసింది అప్పుడు టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు ఉన్నాయి. ఇప్పుడు అవేవీ లేకుండా ఆ మార్కును అందుకోవడం కష్టంగా కనిపిస్తోంది. వీటితో పాటు వస్తున్న మరో మీడియం బడ్జెట్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. ఇది మాస్ మూవీ కాదు. పక్కా కుటుంబ ప్రేక్షకులే లక్ష్యంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఇది రాబోతోంది. ప్రీమియర్, బెనిఫిట్ షోలు లేకపోయినా, టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు ఉంటుందని భావించారు. ఈ మూవీకి కూడా దిల్‌రాజు నిర్మాత కావడం విశేషం. ప్రభుత్వం నిర్ణయంతో దీనిపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇండస్ట్రీ లెక్కలు తారుమారు చేయనున్న ప్రభుత్వం నిర్ణయంపై సినీ పెద్దలు ఎలా స్పందిస్తారో చూడాలి. మరోవైపు తెలంగాణ సర్కారు బాటలోనే ఏపీ ప్రభుత్వం నడుస్తుందా? సంక్రాంతి సినిమాలపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం ఆసక్తిని రేపుతోంది.

# ఆర్థిక రంగాలను బలోపేతం చేసిన మహోన్నతుడు పీవీ : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 22 తెలుగు వెలుగు:**



ఆర్థిక రంగాలను బలోపేతం చేసి నూతన శకాన్ని ప్రారంభించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా హరీశ్ రావు నివాళులర్పించారు. భారత రాజకీయ, ఆర్థిక రంగాలను కొత్త గమ్యాలకు తీసుకెళ్లిన మహోన్నత నాయకుడని చెప్పారు. ఆయన చూపిన దారే నేటి అభివృద్ధి పునాది అని వెల్లడించారు. పీవీ నరసింహారావు సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదామని కోరుకుంటున్నాని చెప్పారు. 'తెలంగాణ ముద్దుబిడ్డ, భారత రత్న, బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా నివాళి. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగాలను కొత్త గమ్యాలకు తీసుకెళ్లిన మహోన్నత నాయకుడు. ఆయన చూపిన దారే నేటి అభివృద్ధి పునాది. పీవీ గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదామని కోరుకుంటున్నాను.' అంటూ ట్వీట్ చేశారు.

## కాంగ్రెస్ హయాంలోనే

# సినీ పరిశ్రమ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

సినీ పరిశ్రమ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఆ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందరూ బాగుండాలనే కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాలలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'సినీ పరిశ్రమపై అవగాహన లేని వ్యక్తికి ఛైర్మన్ పదవి ఇస్తే సమస్యలు పరిష్కారం కావేమోనని ఆలోచించి.. పరిశ్రమకు చెందిన ఒక కీలకమైన వ్యక్తికి ఇచ్చాం. దిల్ రాజు అనే వ్యక్తి ఇవాళ ఒక బ్రాండ్ మార్క్ లాంటివారు. ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులు ఎంతో మంది ఉన్నారు. అంజయ్య ప్రభుత్వ హయాంలో సినీ ఇండస్ట్రీని హైదరాబాద్ తీసుకొచ్చే క్రమంలో ఫిల్మ్ నగర్‌లో స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. పద్మాలయ, రామానాయుడు స్టూడియోస్‌కు కూడా ప్రభుత్వం తరఫున స్థలాన్ని కేటాయించాం. ప్రొడ్యూసర్ నుంచి మొదలు పెడితే కింది స్థాయి కార్మికుడి వరకు బాగుండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నటుడు అల్లు అర్జున్‌పై కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనే విషయాన్ని పోలీసులు స్పష్టంగా చెప్పారు. ఇది కేవలం బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే జరిగిందని క్లారిటీగా విజువల్స్‌తో పోలీసులు వివరించారు. జైలు నుంచి బయటికొచ్చాక అల్లు అర్జున్ చట్టానికి కట్టుబడి ఉంటానని బాధ్యతాయుతమైన పౌరుడిగా మాట్లాడారు. ఈ ఘటనలో ఎవరినీ బాధ్యులను చేయడం లేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారు. థియేటర్ యాజమాన్యం అనుమతి కోసం దరఖాస్తు చేయడం వాస్తవం.. కానీ అనుమతి ఇచ్చారని చెప్పడం అవాస్తవం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన రోజే.. అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారు. ఒక కుటుంబంలో మహిళ చనిపోయింది.. మరో బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు. ఇలాంటి ఘటనలు జరిగితే భవిష్యత్తులో బెనిఫిట్ షోలు ఇతరత్రా రాయితీలకు సంబంధించిన అనుమతులు ఇవ్వబోమని సీఎం తేల్చి చెప్పారు. సామాన్యులకు ఇబ్బంది కలిగే పరిస్థితి వచ్చినప్పుడు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని సీఎం చెప్పారని ఎంపి అన్నారు. అల్లు అర్జున్ కూడా మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సినీపరిశ్రమను ఉద్దేశించి మాట్లాడిన విషయాలపై వివరణ ఇస్తూ సినీ పరిశ్రమకు వివరణ ఇవ్వాల్సింది. అలా కాకుండా.. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది.. బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు.. అనే విషయాలు మరుసటి రోజు వరకు తెలియదని మీడియా ముందు చెప్పారు. తనపై ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. ఏమాత్రం అవగాహన లేకుండా ఎవరో స్క్రిప్ట్ ఇస్తే చదివారని మండిపడ్డారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని అల్లు అర్జున్ చెప్పి ఉంటే రీల్ స్టార్ నుంచి రియల్ స్టార్ అయ్యే వారని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. హ్యూమిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరిలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురంధేశ్వరి కనీసం బాధితురాలి కోసం స్పందించ లేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

# ఫెర్రీ ప్రమాద ఘటనలో సాంకేతిక లోపం

## నేవీకి ముందే విషయం తెలుసా?

**ముంబయి,డిసెంబర్23తెలుగు వెలుగు:**

అరేబియా సముద్ర జలాల్లో ఇటీవల పర్యటకుల ఫెర్రీని నౌకాదళానికి చెందిన ఓ స్పీడ్ బోటు ఢీకొట్టిన ఘటనలో 15 మంది మృతి చెందారు. దీనికి సంబంధించి కీలక విషయాలు వెల్లడయ్యాయి. స్టీరింగ్‌లో సాంకేతికలోపం తలెత్తడం, వేగాన్ని నియంత్రించే థ్రోటల్ క్వాడ్రంట్ కూడా సరిగా పని చేయకపోవడమే ఈ ప్రమాదానికి కారణమంటూ నౌకాదళ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఈ లోపాల గురించి క్రూ సిబ్బందికి ముందే అవగాహన ఉందని సమాచారం.గత వారం ముంబయి తీరం సమీపంలోని ప్రసిద్ధ ఎలిఫెంటా దీవిని సందర్శించేందుకు వెళ్తున్న పర్యటకుల ఫెర్రీని ఇంజిన్ ట్రయల్స్‌లో భాగంగా అతివేగంతో వెళ్లిన బోట్ ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. అప్పుడు ఫెర్రీలో 113 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో 98 మందిని రక్షించారు. నిబంధనల ప్రకారం.. అందులో 84 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది మాత్రమే ఎక్కాల్సిఉంది. ఈ ఘటనపై మహారాష్ట్ర మారిటైమ్ బోర్డ్ దర్యాప్తు చేపడుతోంది. ఫెర్రీ లైసెన్స్ రద్దు చేసింది. అలాగే కొలాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో నేవీ బోట్ డ్రైవర్‌పై కేసు నమోదైంది.



# అల్లుఅర్జున్ ఇంటి దాడిలో కేసులో నిందితులకు బెయిల్ మంజూరు

**హైదరాబాద్, డిసెంబర్ 22 తెలుగు వెలుగు:**

స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో నిందితులకు కోర్టు బెయిల్ విధించింది. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్‌పై విమర్శలు చేయడం, తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం జరుగుతున్నదని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆదివారం మరోసారి ఉద్రిక్తత పరిస్థితి తలెత్తిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై 10 మంది యువకులు దాడి చేశారు. గేట్లను తోసుకుంటూ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు. అడ్డుకున్న సిబ్బందిని చితకబాదారు. ఆవరణలోని పూలకుండీలను ధ్వంసం చేశారు. అల్లు అర్జున్ ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. అల్లు అర్జున్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వచ్చి యువకులను అరెస్ట్ చేశారు. అల్లు అరవింద్ మేనేజర్ కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు బీఎన్ఎస్ 331(5), 190, 191(2), 324(2), 292, 126(2), 131 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఓయూ జేఏసీ నేతలుగా చెప్పుకున్న వారిని చౌటుప్పల్‌కు చెందిన నాగరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నగేశ్, కొడంగల్ నియోజకవర్గానికి చెందిన రెడ్డి శ్రీనివాస్, మోహన్, చర్లపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్, షాద్‌నగర్‌కు చెందిన ప్రకాశ్‌గా గుర్తించారు. కాగా, సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీసులు నిందులను వనస్థలిపురంలోని జడ్జి నివాసంలో హాజరుపరిచారు. దీంతో వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ.10 వేల చొప్పున ఒక్కొక్కరు రెండు పూచీకత్తులు సమర్పించాలని



ఆదేశించారు.

**ఓయూ జేఏసీ నేతలు కాదు..**

దాడికి పాల్పడిన వారు ఓయూ జేఏసీ పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. కానీ వాళ్లు ఓయూ జేఏసీ నేతలు కాదని పోలీసులు స్పష్టంచేశారు. దాడిలో కీలకపాత్ర పోషించిన రెడ్డి శ్రీనివాస్ కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుర్తించారు. 2019లో కాంగ్రెస్ నుంచి జడ్పీటీసీగా కూడా పోటీ చేశాడని, అతడు సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తుంటాడని తెలుస్తున్నది. మిగిలిన యువకులు కూడా కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పని చేస్తున్నారని సమాచారం. మరోవైపు దాడిలో పాల్గొన్న రెడ్డి శ్రీనివాస్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. మళ్లీ 1500మందితో వచ్చి దాడి చేస్తామని ఆ వీడియోలో హెచ్చరించాడు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690